

వీవోఏల కనీస వేతనం రూ.15 వేలకు పెంచాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

వీవోఏల కనీస వేతనం రూ.15 వేలకు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో వీవోఏలు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం నాగేశ్వరావు మాట్లాడుతూ.. ప్రస్తుతం వీవోఏలకు రూ.2900 సెర్ఫ్ ద్వారా గౌరవ వేతనం వస్తుందన్నారు. గ్రామ సమాఖ్య ద్వారా రూ.2 వేల వస్తున్నాయన్నారు. కాగా ఈ గౌరవ వేతనం ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. ప్రతిరోజు విధులు నిర్వహిస్తూ వీవోఏలు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. కాబట్టి వచ్చే బడ్జెట్ సమావేశాల్లో వివోఏలకు వేతనాలు పెంచే విధంగా కషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. సమస్య పరిష్కారం కోసం కషి చేస్తానన్నారు. వీవోఏలు నీలవేణి పాల్గొన్నారు.

జాతీయ జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు అజర్ హుస్సేన్ ఎంపిక



నవ తెలంగాణ - సిద్దిపేట

మద్దూరు మండలం కేంద్రానికి చెందిన మహమ్మద్ అజర్ హుస్సేన్ జాతీయ జూనియర్ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడని హ్యాండ్ బాల్ అసోసియేషన్ కోచ్ దామేరా మల్లేశం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుంచి 30వ తేదీ వరకు చెన్నయ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణజట్టు నుంచీ ప్రాతినిధ్యం వహిస్తున్నాడని తెలిపారు. అజార్ హుస్సేన్ ఎంపిక పట్ల జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కందుకూరి ఉపేందర్ గుప్తా, మహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్, పిడి ప్రేమ్ కుమార్, మద్దూరు ఎస్సై నారాయణ గౌడ్, సర్పంచ్ జనార్దన్ రెడ్డి, సీనియర్ క్రీడాకారులు భూరుగు బాలరాజు, చిలుక మోహన్, బోయిని రాజ్ కుమార్, గౌరీ, శేఖర్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ సభ్యులు బుర్గు నర్సిహులు గౌడ్, రాచకొండ, సాయిలు, తోల్పునూరి జగదీశ్వర్ గుప్తా, నీల బాల కృష్ణ, ఖరిమ్, మహ్మద్ ఇర్ఫాన్, విజయ్ కుమార్‌లు అభినంచారు.

దళితబంధుకు.. మార్గదర్శకాలేవి?



- ఎమ్మెల్యేల ద్వారా ఎంపిక పద్ధతి వద్దన్న కోర్టు
- ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులకు ఎస్సీ కార్పొరేషన్ ప్రతిపాదన
- మార్చిలోగా లబ్ధిదారుల ఎంపిక • యూనిట్ల గ్రౌండింగ్ అయ్యేదెట్లా..
- నియోజకవర్గానికి 1చ500 యూనిట్లు అందేదెలా.. • అర్హులైన దళితులకు ఇవ్వాలి: మాణిక్యం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం లబ్ధిదారుల ఎంపికకు అనుసరించాల్సిన మార్గదర్శకాల్ని రూపొందించడంలో జాప్యం చేస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1,500 యూనిట్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రెండో విడత కోసం నిధుల్ని కేటాయింపులు చేసింది. తొలుత నియోజకవర్గానికి 500 యూనిట్లు ఎంపిక చేయాలని ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లో ఉన్న 11 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఒక్కో నియోకవర్గంలో 1,500 యూనిట్ల చొప్పున 16,500 యూనిట్లు మంజూరు చేయాల్సి ఉంది. ఆర్థిక సంవత్సరం మరో రెండు నెలలైతే ముగియనుంది. ఇప్పటి వరకు ఒక్క యూనిట్‌కూ లబ్ధిదారుల ఎంపిక జరగలేదు.

> దళిత బంధు పథకం అమలు సందిగ్ధంలో పడింది. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన దళితులకు ఎంతో ఊరట కల్గించే పథకం అమలు తీరు గందరగోళంగా మారింది. మొదటి దశలో లబ్ధిదారుల ఎంపిక స్థానిక ఎమ్మెల్యేల ద్వారా చేపట్టారు. రెండో దశలో కూడా అదే పద్ధతి అనుసరిస్తూ లబ్ధిదారుల ఎంపిక కోసం ముందుకెళ్తున్న వేళ కోర్టు బ్రేక్ వేసింది. దళిత బంధు పథకంలో లబ్ధిదారుల్ని ఎంపిక చేసేందుకు ఎమ్మెల్యేలకు అధికారాలివ్వడం సరైంది కాదని తేల్చి చెప్పేసరికి ప్రక్రియ ఆగిపోయింది. ప్రభుత్వం దళిత బంధు పథకం అమలు కోసం ప్రత్యేకంగా మార్గదర్శకాలు జారీ చేయలేదు. దీంతో ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ముందుకెళ్లలేకపోతున్నారు.

మార్గదర్శకాల జారీలో జాప్యం

దళిత బంధు పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఎమ్మెల్యేల ద్వారా చేపట్టేవారు. ఆ పద్ధతి సరైంది కాదని కోర్టు చెప్పింది. దీంతో పథకం అమలు కోసం కొత్త మార్గదర్శకాలను జారీ చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేలతో సంబంధం లేకుండా లబ్ధిదారుల్ని ఎంపిక చేయాల్సి ఉన్నందున ఏ ప్రతిపాదికన లబ్ధిధారుల్ని గుర్తించాలనేది ఇప్పుడు సమస్యగా మారింది. దీంతో ఎస్సీ కార్పొరేషన్ అధికారులు కొన్ని ప్రతిపాదనలు చేశారు. ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. దళిత బంధు అమలుకు ప్రత్యేకంగా యాప్, వెబ్‌పోర్టల్‌ను సైతం అధికారులు రూపొందించారు. లబ్ధిదారుల్ని ఏ ప్రాతిపదికన ఎంపిక చేయాలనే విషయంలో ప్రభుత్వం స్పష్టతకు రాలేకపోతోంది. గ్రామాలవారీగానా, పేదరికమా... దేని ఆధారంగా లబ్ధిదారుల్ని గుర్తించాలనే విషయంలో కొన్ని మార్గదర్శకాలు రూపొందించి వెంటనే అధికారులకు పంపాలని దళితులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం పథకం అమలు కోసం మార్గదర్శకాలు జారీ చేస్తే తప్ప అధికారులు లబ్ధిధారుల్ని ఎంపిక చేయలేని పరిస్థితి నెలకొంది.

మార్చిలోపు లబ్ధిదారుల ఎంపిక కష్టమంటున్న అధికారులు

2022-23 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం కొనసాగుతోంది. మార్చి నెలలో ఈ ఆర్థిక సంవత్సరం ముగియనుంది. ఈ రెండు నెలల కాలంలో నియోజవర్గంలో 1,500 మంది లబ్ధిదారుల్ని ఎంపిక చేయాలంటే సాధ్యపడే విషయం కాదని అధికారులు చెబుతున్నారు. మార్చి 31లోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలి. ఆ తర్వాత యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ ఆలస్యంగానైనా చేసు కునే అవకాశముంటది. కనీసం జనవరి చివరి నాటికైనా మార్గదర్శకాలు జారీ అయితే తొలుత ఇ వ్వాల్సిన 500 యూనిట్ల వరకైనా లబ్ధిదారుల్ని ఎంపిక చేసేందుకు వీలుంటది. ప్రభుత్వం ఆలస్యం చేయడం వల్ల దళితులు తీవ్రంగా నష్టపోతారు.

పథకం పారదర్శకంగా ఉండేలా మార్గదర్శకాలుండాలి

దళిత బంధు పథకం పారదర్శకంగా అమలు అయ్యేందుకు దోహదపడేలా మార్గదర్శకాలు జారీ చేయాలి. వెంటనే లబ్ధిధారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలి. మార్చిలోగా నియోజకవర్గానికి 1,500 యూనిట్ల చొప్పున లబ్ధిదారుల్ని ఎంపిక చేయడమే కాకుండా గ్రౌండింగ్ చేయాలి. ఎమ్మెల్యేల ద్వారా ఎంపిక చేసే పద్ధతి సరైంది కాదని కేవీపీఎస్ ముందు నుంచీ చెబుతోంది. వెంటనే దరఖాస్తుల్ని తీసుకుని అర్హులైన దళితులకు ప్రాధాన్యత క్రమంలో మంజూరు చేయాలి.

- అతిమేల మాణిక్యం, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

సెమిస్టర్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు పొడిగింపు

నవ తెలంగాణ-సిద్దిపేట

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ 1వ, 3వ, 5వ సెమిస్టర్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ భవాని తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా 25 వరకు గడువు పెంచడం జరిగిందన్నారు. మొదటి సెమిస్టర్ విద్యార్థులకు ఫిబ్రవరి 11 నుంచి 17 వరకు, 3వ సేమ్ 20 నుంచి 26 వరకు, 5వ సేమ్ వారికి ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6 వరకు నిర్వహిస్తారని తెలిపారు.

విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేత



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ప్రతి విద్యార్థి ఉన్నత మార్గాన్ని ఎంచుకోవాలని టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశం సారం జిల్లా నాయకుడు గుండం రాజమహేంద్ర రెడ్డి సహకారంతో మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన 24 మంది విద్యార్థులకు గ్రూప్-4 విద్యార్థులకు పుస్తకాలు, మెటీరియల్స్ అందించారు. ఈ సందర్భంగా కొండాపూర్ గ్రామనికి చెందిన సుధీర్ మాట్లాడుతూ కొండాపూర్ గ్రామంలో విద్యార్థులకు గ్రూప్ ఫోర్త్ ద్వారా ఉన్నత మార్గాన్ని ఎంచుకునేందుకు నైపుణ్యత కోసం పుస్తకాలను అందించడం జరిగిందన్నారు. విద్య వల్ల ఉన్నత మార్గరించుకోవాలని అన్నారు.

జేబీఎస్ నుంచి కొమరవెల్లి దేవస్థానం వరకు బస్సులు



నవ తెలంగాణ - సిద్దిపేట

జేబీఎస్ నుంచి కొమరవెల్లి దేవస్థానం వరకు బస్సులు నడుతున్నామని డీఎం సుఖేందర్‌రెడ్డి తెలిపారు. జేబీఎస్ నుంచి ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు, కొమురవెల్లి దేవస్థానం నుంచి ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రతి అరగంటకు ఒక బస్సు నడుపుతున్నామని తెలిపారు. కొమురవెల్లి గేటు నుంచి కొమరవెల్లి దేవస్థానం వరకు, కొమురెల్లి దేవస్థానం నుంచి కొండపోచమ్మ దేవస్థానం వరకు ప్రత్యేక షటిల్ బస్సులు మార్చి 22 వరకు నడుపుతామని తెలిపారు.

నీట మునిగి వ్యక్తి మృతి



నవ తెలంగాణ-హత్నూర

నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల గ్రామ శివారులో గల పెద్ద చెరువులో శనివారం జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సంపంగి నవీన్(23) తన బంధువు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొనడానికి అత్తవారింటికి వచ్చిన అతను శనివారం తన బంధువులతో కలిసి ముచ్చర్ల పెద్ద చెరువులో స్నానానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు నీట మునిగి అతను మృతి చెందాడు. మృతుడి భార్య అనంతలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు ఫైల్ చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-నంగునూరు

వరి పొలంలో నీరు అధికంగా లేకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్ఏఓ గీత సూచించారు. నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలో శనివారం మండల వ్యవసాయ అధికారి వి.గీతా గౌడ్ క్షేత్రస్థాయిలో వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్ లో వరి పంటలో కాండం తొలిచే పురుగు ఉధృతం ఎక్కువగా ఉండటం వలన రైతులకు నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిప్పని రమేష్, గ్రామ రైతుబంధు అధ్యక్షుడు నరేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో మూడు దుకాణాల దగ్ధం

రూ.పది లక్షల ఆస్తి నష్టం

నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు మూడు దుకాణాలకు నిపుంటుకొని పూర్తిగా దగ్ధం కావడంతో రూ.పది లక్షల ఆస్తి నష్టం కలిగిందని బాధితులు తెలిపారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన రాములు, భోగ శంకర్ మోటార్ వైండింగ్ షాపు, మంగళ్ నరేష్‌కు చెందిన షాపు ప్రేమ్ నారాయణకు చెందిన పండ్ల దుకాణానికి ప్రమాదవశాత్తు నిపుంటుకుని తగలబడి పోయాయి. గమనించిన కొందరు ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్ వచ్చేలోగా మూడు షాపులు దగ్ధమైనట్లు తెలిపారు. ఫైర్ ఇంజన్ రాకున్నట్లయితే మరిన్ని షాపులు దగ్ధమయ్యేవని తెలిపారు. ఈ మూడు షాపుల్లో కలిపి మొత్తం రూ.10 లక్షల ఆస్తి నష్టం వాటిలినట్టు బాధితులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

కంటి వెలుగు శిబిరాలను సజావుగా నిర్వహించాలి

- జిల్లాల్లో క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా పర్యటించాలి
- బఫర్ వైద్య బృందాలతో వివిధ వర్గాల ప్రజలకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను సజావుగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్లను, సంబంధిత అధికారులను అభినందించారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు క్యాంపులు జరుగుతాయని, శనివారం, ఆదివారం క్యాంపులు ఉండవని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 9.15లోపు కంటి వెలుగు క్యాంపుల సమాచారం అప్‌డేట్ చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా కంటి వెలుగు క్యాంపుల్లో పర్యటించాలన్నారు. జిల్లా కలెక్టర్లు సదరు బృందాల ఫీడ్ బ్యాక్ తీసుకుని మరింత మెరుగ్గా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న బఫర్ బృందాలతో జర్నలిస్టులకు, ఉద్యోగులకు, పోలీసులకు, కోర్టు సిబ్బంది, వివిధ వర్గాల వారికి ప్రత్యేక కంటి వెలుగు క్యాంపులను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో రాబోయే 15 రోజులలో బఫర్ బృందాల ద్వారా ప్రత్యేక వర్గాల కోసం క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. దీనికి అవసరమైన షెడ్యూల్ తయారు చేసుకోవాలన్నారు. జిల్లాలో కంటి వెలుగు క్యాంపు నిర్వహణ సమయంలో పక్కాగా ట్యాబ్ ఎంట్రీ వివరాలు నమోదు కావాలన్నారు. జిల్లాలో ఉన్న రీడింగ్ కళ్లద్దాల స్టాక్‌ను కలెక్టర్లు ప్రతి రోజూ పర్యవేక్షించాలన్నారు. అవసరమైన కళ్లద్దాల స్టాక్ వివరాలు, పాయింట్ల వారీగా ముందుగా సమాచారం అందిస్తే జిల్లాలకు సకాలంలో సరఫరా చేస్తామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా కంటి వెలుగు పెర్ఫార్మెన్స్ బాగుందని సీఎస్ కితాబునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ జిల్లాలో రెండు రోజుల్లో 23,330 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 5,043 మందికి రీడింగ్ కళ్లద్దాలు అందించామని తెలిపారు. 4,262 మందికి డిస్క్రిప్షన్ అద్దాలకు ఆర్డర్ పెట్టామన్నారు. జిల్లాలో ఉన్న బఫర్ బృందాలను వినియోగిస్తూ ఉద్యోగులకు, జర్నలిస్టులకు, పోలీస్, కోర్టు సిబ్బందికి ప్రత్యేకంగా క్యాంపులను నిర్వహించడానికి షెడ్యూల్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. నారాయణఖేడ్ తదితర ప్రాంతాలలో వలస కూలీలకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రాజార్షి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి, డాక్టర్ శశాంక్, సంబంధిత ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తయారు చేస్తున్న నార్కోటిక్ డ్రగ్స్ కేంద్రంపై పోలీసుల దాడి

- ముగ్గురి అరెస్టు
- పరారీలో మరొకరు
- 600 గ్రాముల డైజోఫామ్, ఒక కారు, మోటార్ సైకిల్, తయారీ యంత్ర పరికరాలు
- 60 డ్రమ్ముల కెమికల్స్ సీజ్
- వివరాలు వెల్లడించిన పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్ రెడ్డి, క్రైమ్ సీఐ బీసన్న



నవతెలంగాణ-పటాన్ చెరు

అక్రమంగా తయారు చేస్తున్న నార్కోటిక్ డగ్స్ కేంద్రంపై పటాన్‌చెరు పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేశారు. పటాన్ చెరు పోలీస్ స్టేషన్‌లో శనివారం సీఐ వేణుగోపాల్‌రెడ్డి. క్రైమ్ సీఐ బీసన్న వివరాలను వెల్లడించారు. తిరుపతికి చెందిన మదన్‌మోహన్‌రెడ్డి, గుంటూరుకు చెందిన గురువారెడ్డి, దుబ్బాక మండలం ధర్మాజీపేట చెందిన మనోహర్, నరేందర్‌గౌడ్‌లతో కలిసి మండలంలోని ఇస్నాపూర్ శివారులో గల కేఎస్ఎం జనరిక్ ఫార్మసిటికల్స్ లిమిటెడ్ పరిశ్రమ పక్కన గల షెడ్డులో ల్యాబ్‌లో వివిధ రకాల మత్తు పదార్థాలతో డైజోఫామ్-ఆల్ఫా జోలం పౌడర్ తయారు చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం ఎస్సై రామనాయుడు సిబ్బందితో తయారీ కేంద్రంపై దాడి చేసి మదన్మోహన్‌రెడ్డి, గురువారెడ్డి, మనోహర్‌లను అదుపులోకి తీసుకున్నారు. నిషేధిత మత్తు పదార్థాలు డైజోఫామ్-ఆల్ఫా జోలండ్రగ్స్‌ను తయారు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. ల్యాబ్‌లో నుంచి 600 గ్రాముల నకిలీ డైజోఫామ్- ఆల్ఫా జోలం, ఒక కారు, మోటార్ సైకిల్ తయారు చేయడానికి ఉపయోగించే నాలుగు యంత్ర పరికరాలు, తయారు చేసేందుకు ఉపయోగించే 60 డ్రమ్ముల కెమికల్స్ సీజ్ చేశారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు నరేందర్‌గౌడ్ పరారీలో ఉన్నాడు. పారిశ్రామిక ప్రాంతంలో మూతపడ్డ పరిశ్రమలపై నిఘా పెట్టనున్నట్లు చెప్పారు. ఈ దాడిలో ఏఎస్ఐ అశోక్. హెడ్ కానిస్టేబుల్ నరేష్. అమర్నాథ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

28న కలెక్టరేట్ ఎదుట ధర్నా





నవతెలంగాణ-నంగునూరు

భవన నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ అనుబంధం బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ కోరారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్న వారందరికీ ఉచిత మోటార్ సైకిల్ అందిస్తామని 2022-23 బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీని వెంటనే అమలు చేయడానికి సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకున్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ఉచిత మోటార్ వెహికల్‌ని అందించాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ప్రతి నెలా రూ.ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. అందమైన సుందర భవనాలు నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికుడికి, ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లును మంజూరు చేయాలని కోరారు. సిద్దిపేట జిల్లాలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అనారోగ్యాల గురైతే వారి సంక్షేమం కోసం ఉచిత సేవ అందించడానికి ఈఎస్ఐ హాస్పిటల్ లేనందున వేల రూపాయలు ప్రైవేట్ హాస్పిటల్‌కు వెచ్చించాల్సి వస్తోందన్నారు. వెంటనే సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకి మోటార్ వెహికల్ తో పాటు పెన్షన్, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఈఎస్ఐ హాస్పిటల్ సాధన కోసం జనవరి 28వ జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎడ్ల ప్రమోద్, పోలోజు నగేష్ చారి,గూడ రజినీకర్ రెడ్డి,రాజమౌళి, రాజు,కిషన్, నరేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 28న జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ కోరారు. ఈ సందర్భంగా శనివారం మద్దూరు దూల్మిట్ట మండల కేంద్రంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్న వారందరికీ ఉచితంగా మోటార్ సైకిల్ అందిస్తామని సీఎం కేసీఆర్ బడ్జెట్ సమావేశాలలో అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎర్ర రాజు, చందర్, బాలయ్య, కనక స్వామి, ప్రభాకర్, యాదగిరి, రాజు, కనకయ్య, చిలుక శ్రీనివాస్, బండి నరహరి, చింతల నరేష్ , రాళ్ల బండి చక్రపాణి, చంచేల రవి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-వెల్దుర్తి

టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అట్టడుగు వర్గాల వారిని ఆదుకొని ధనిక వర్గాలతో సమానంగా వివాహాలు జరిపేందుకు కల్యాణ లక్ష్మి పథకం ప్రవేశపెట్టి ఇంటికి పెద్దన్నగా ముఖ్యమంత్రి కేసీఆర్ కొనసాగుతున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. శనివారం మాసాపేట మండల కేంద్రంలో 42 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను స్థానిక సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్ లతో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం రామంతపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామం నుంచి నేషనల్ హైవే వరకు స్ట్రీట్ లైట్స్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, శివంపేట ఎంపీపీ హరికృష్ణ, మాసాయిపేట తహసీల్దార్ మాలతి పాల్గొన్నారు.

జాతీయ ఓటరు దినోత్సవ రథాన్ని ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇట్టి ప్రచార రథం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ తిరుగుతుందన్నారు. జనవరి 21న సంగారెడ్డి నియోజకవర్గం నుండి అందోల్‌కు వెళ్తుందని, 22న అందోల్ నుండి నారాయణఖేడ్‌కు, 23న నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి జహీరాబాద్‌కు, 24న జహీరాబాద్ నుండి పటాన్చెరు కు వెళుతుందని తెలిపారు. జనవరి 25న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించు జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటుందన్నారు. ప్రచార రథంతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారులు ఆయా నియోజకవర్గాలలో జాతీయ ఓటరు దినోత్సవం, తదితర అంశాలపై ప్రజలకు తమ కళాజాత కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్‌తదితరులు పాల్గొన్నారు.

పట్టాలున్న వారికి పొజిషన్ చూపాలి

- లేకుంటే గుడిసెలేసి స్వాధీనం చేసుకుంటం
- వ్యకాస రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.పద్మ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని, సర్టిఫికెట్స్ ఉన్న వారికి వెంటనే పొజిషన్ చూపాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొప్పని పద్మ డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూర్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలకు పట్టాలిచ్చిన భూముల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆట్లాడుతూ గత 20 సంవత్సరాల కింద పేదలకు, అర్హులకు అప్పటి ప్రభుత్వం ఇళ్ల స్థలాలకై సర్టిఫికెట్లను రెండు దపాలుగా ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సర్టిఫికెట్లు ఉన్న వారికి పొజిషన్ చూపించాలన్నారు. 20 ఏళ్లుగా సర్టిఫికెట్లు ఉన్న పేదలకు పొజిషన్ చూపడంలో పాలకులు నిర్లక్షం చేస్తున్నారన్నారు. పేదలు మరింత పేదలవుతున్నందున వారికి వెంటనే ఇళ్ల స్థలాల్ని అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. పొజిషన్ చూపకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదల్ని సమీకరించి స్థలాల్ని స్వాధీనం చేసుకుని గుడెలేసుకుంటామని హెచ్చరించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఇళ్ల స్థలాలను పేదలకే ఇస్తామని కడీలు పాతినప్పటికీ పేదలకు ఇంత వరకు ఇళ్ల స్థలాలు దక్కలేదన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల్ని పొజిషన్ చూపకపోతే పేదలే స్వాధీనం చేసుకుంటారన్నారు. గత ప్రభుత్వాలు పేదలకిచ్చిన ఇళ్ల స్థలాల్ని వారికి అప్పజెప్పడంలో ప్రస్తుత ప్రభుత్వం తాత్సారం చేస్తుందన్నారు. మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సర్టిఫికెట్లు ఇన్న పేదలకు వెంటనే పొజిషన్ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి.ఏసోబు, రాజు, తాజుద్దీన్, అంజమ్మ పాల్గొన్నారు.

చేర్యాల ప్రాంత సమస్యలపై దశలవారీగా ఉద్యమాలు

అఖిలపక్ష, జేఏసీ నాయకులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ప్రాంత సమస్యలపై దశలవారీగా ఉద్యమాలు చేపడతామని జేఏసీ చైర్మన్, మాజీ ఎంపీపీ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల పట్టణ ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితులకు భిన్నంగా ఇంటి పన్నులు పెంచే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రజల చిరకాల కోరికైన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించి, పాత నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని, దుద్దెడ క్రాస్ నుంచి డి చేర్యాల ప్రాంతం మీదుగా జనగామకు రైల్వే లైన్ మార్గాన్ని ఏర్పాటు చేయాలని నాలుగు అంశాలపై సమావేశంలో తీర్మానం చేశారు. అఖిల పక్ష జేఏసీ చేపట్టే ఉద్యమానికి ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి,మాజీ సర్పంచ్ అవుశర్ల యాదయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య, ఎంఎస్పీ చేర్యాల డివిజన్ ఇంచార్జి సనవాల ప్రసాద్, మాజీ జడ్పీటీసీలు దాసరి కళావతి, కొమ్ము నర్సింగరావు, కౌన్సిలర్ చెవిటి లింగం, పలు పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు బుట్టి సత్యనారాయణ, ఈరి భూమయ్య, బండి సుదర్శన్, గూడ రాజిరెడ్డి, రామగళ్ల నరేష్, సిద్ధులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడి ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలి



నవ తెలంగాణ-దుబ్బాక


కూడవెల్లి శ్రీ రామలింగేశ్వరుడి ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. శనివారం దుబ్బాక పరిధిలోని అక్బరుపేట భూంపల్లి మండలం రామేశ్వరం పల్లిలో వెలసిన ప్రసిద్ధ హరిహర క్షేత్రం దక్షిణ కాశీ కూడవెల్లి శ్రీ రామలింగేశ్వరాలయంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి అనుగ్రహంతో దుబ్బాక ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు వృద్ధి చెందాలని, అలాగే దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నానన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో అన్ని మతాలు, కులాల దేవాలయాలను అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. కూడవెల్లి రామలింగేశ్వరాలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆలయ చైర్మన్ పూజారి చంద్రం,ఆలయ కమిటీ సభ్యులు,ఈవో విశ్వనాథ శర్మ,అర్చకులు సాంకేత్ శర్మ,బిఆర్ఎస్ నాయకులున్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-తొగుట

అప్పుల బాధతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. శనివారం హెడ్ కానిస్టేబుల్ అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన ముచ్చర్ల మల్లేశం (53) పది సంవత్సరాల క్రితం మండల కేంద్రం నుంచి వాగ్గడ్డ వెళ్లే రహదారిలో పెట్రోల్ బంకు నిర్మాణం చేశారు. పెట్రోల్ బంకు నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. నష్టాలతో కొన్నాళ్ల నుంచి పెట్రోల్ బంకు మూతపడింది. పెట్రోల్ బంకు నడిపేందుకు తీసుకు వచ్చిన అప్పులు దాదాపు రూ.20 లక్షల వరకు ఉండడంతో అప్పు ఎలా తీర్చాలంటూ రోజు ఆలోచిస్తూ ఉండేవాడు. భార్య ఎంత నచ్చజెప్పినా అదే పనిగా ఆలోచన చేస్తూ మానసిక ఆవేదనకు గురై శుక్రవారం సాయంత్రం మల్లన్నసాగర్ కట్ట మీద పురుగుల మందు తాగి భార్యకు ఫోన్ చేసి చెప్పాడు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని అతన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందాడు. మృతుని భార్య మల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీ సులు తెలిపారు.



నిరుపేదలకు ఆసరాగా సీఎం సహాయ నిధి



నవతెలంగాణ-కల్హేర్, నారాయణఖేడ్

నిరుపేదలకు వైద్య ఖర్చులు భారం కావొద్దనే ఉద్దేశంతో సీఎం సహాయ నిధి ద్వారా ప్రభుత్వం వారికి ఆసరాగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం లబ్దిదారులకు క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. సిర్గాపూర్, శంకరంపేట్ గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులకు చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మెన్ సువర్ణ షేట్కార్, ఏఎంసీ వైస్ ఛైర్మెన్ విజయ్ బుజ్జి, సిర్గాపూర్ మండల ఎంపీపీ జార మహిపాల్ రెడ్డి, శంకరంపేట మండల ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి,ఖేడ్ మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, శంకరంపేట మండల పార్టీ అధ్యక్షుడు మురళీ పంతులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం రూ.కోటి మంజూరు



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ పట్టణంలోని జూనియర్ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి ఇంటర్‌బోర్డు ద్వారా కోటి రూపాయలు మంజూరయ్యాయి. దీంతో శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కళాశాల ప్రధానాచార్యులు కళింగ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ స్నాక్స్‌కు మున్సిపల్ ఛైర్మెన్ రూబీనా నజీబ్, కాంట్రాక్టర్ సాయిలు దాతలుగా ముందుకువచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థినులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిరుపేదల పక్షాన నవతెలంగాణ

నవతెలంగాణ-మనూర్

నిరుపేదల పక్షాన ఉండి ఎల్లవేళలా వారి అభ్యున్నతికోసం నవతెలంగాణ పత్రిక పనిచేస్తున్నదని మనూర్ తాసిల్దార్ కేతవత్ తారాసింగ్ అన్నారు. శనివారం నవతెలంగాణ క్యాలెండర్‌ను శనివారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోవడంలో నవతెలంగాణ సఫలీకృతం అవుతున్నదన్నారు. డిప్యూటీ తాసిల్దార్ అబ్దుల్ మంగ్నీ, పవన్ కుమార్ సీనియర్ అసిస్టెంట్, తాజోద్దీన్ గిర్దవారి, జూనియర్ అసిస్టెంట్, విట్టల్‌రెడ్డి, యోహాన్ వీఆర్ఎ, జనార్ధన్, మోయిన్, కిరణ్, రాజు రిపోర్టర్ రాములు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జీరో సర్వీస్‌తో బదిలీల్లో అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఉపాధ్యాయ బదిలీల్లో 317 జీవో కారణంగా జిల్లాలకు కేటాయించిన ఉపాధ్యాయులకు జీరో సర్వీస్‌తో బదిలీలకు అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి, అడివప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్లాక్ చేయబడిన 13 జిల్లాలను ఓపెన్ చేసి స్పౌజ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయుల లాంగ్ స్టాండింగ్ పీరియడ్ ఐదేండ్ల సర్వీస్‌ను యధాతథంగా కొనసాగించాలన్నారు. బదిలీల షెడ్యూల్ కంటే ముందే స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలి న్యాయపరమైన చిక్కులు లేకుండా పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పూర్తి చేసే విధంగా మార్గదర్శకాలు ఉండాలని కోరారు.

మనూర్‌లో మన ఊరు-మన డాక్టర్

నవతెలంగాణ-మనూర్



మండల కేంద్రంలోని బొంబు గుండేశ్వర్ విగ్రహం దగ్గర టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సురేష్ శెట్కర్ సౌజన్యంతో శివచంద్రా శెట్కర్ మోమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టర్ గిరిజ శెట్కర్ 'చిన్న పిల్లల ఉచిత వైద్య శిబిరం' శుక్రవారం నిర్వహించారు. పిల్లల ఎదుగుదల పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఈ శిబిరం నిర్వహించడం పట్ల డాక్టర్ గిరిజ శెట్కర్‌ను ఖేడ్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవాచారి, కాంగ్రెస్ మనూర్ మండలాధ్యక్షులు సుభాష్ పటేల్, మల్లికార్జున్ పటేల్ శాలువాతో సన్మానించారు. యువనేత సాగర్ షెట్కర్, పీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి, ఎంపీటీసీ సిద్ధ రెడ్డి,మాజీ సర్పంచ్ బొరంచ నారాయణ, యువ నేత మైపాల్‌రెడ్డి, సురేష్‌సెట్, ఖలీద్, పండరీనాథ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ రూపొందించిన-2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు రాజర్షిషా, వీరారెడ్డి, బీసీ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి జగదీశ్వర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన రమేష్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్నగౌడ్, సంగారెడ్డి మండలాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, కంది మండల కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, నాయకులు అంజాగౌడ్, కుమార్ గౌడ్, నారాయణ గౌడ్, పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్



రెండో విడత కంటి వెలుగును గణేష్‌పూర్ గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వెంకట్రెడ్డి ప్రజలకు సూచించారు. కంటి చూపు లేని వారికి కంటి వెలుగు ఓ చక్కటి అవకాశం కల్పించిందన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. అవగాహన కల్పించిన వారిలో కార్యదర్శి ఈశ్వర్ కుమార్, అంగన్వాడి ఆశా వర్కర్లు ఉన్నారు.

వంటగది ప్రమాదాలపై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-కంగ్టి

వంటగదిలో చిన్నచిన్న చిట్కాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని.. రూపా ఇండియన్ గ్యాస్ ఏజన్సీ సిబ్బంది శనివారం నాగూర్‌బి గ్రామంలో మహిళలకు సేఫ్టీక్లినిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వంటగదిలో తగిన చోట కిటికీలు ఏర్పాటు చేసుకుని, వెలుతురు గాలి వచ్చేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎల్‌పీజీ సిలిండర్ వాడేవారు కిరోసిన్, పెట్రోల్‌కు దగ్గరలో సిలిండర్లు ఉంచకూడదన్నారు. వంట ముగిసిన తరువాత రెగ్యులేటర్‌ను బందు చేయాలన్నారు. రిపేర్ వచ్చినప్పుడు సొంతంగా చేయకుండా డీలర్‌ను సంప్రదించాలన్నారు. సిలండర్‌ను అడ్డంగా వంకరగా, ఉంచొద్దన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన వెంకటేశం గౌడ్

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని పంచాయతీ గ్రామమైన జంగంపేటలో కొనసాగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనుల్లో భాగంగా శనివారం సీసీరోడ్డు పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, జగంపేట పంచాయతీ పాలకవర్గ బృందం పరిశీలించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతిదాయకమైన దూరదృష్టి కారణంగా నేడు గ్రామాల్లో అభివృద్ధి పనులు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. జంగంపేటలో సీసీ రోడ్ల నిర్మాణం కొనసాగుతుండడంతో పాలకవర్గం ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవతో మండలంతో పాటుగా నియోజకవర్గ మొత్తంగా నేడు అభివృద్ధి పనులు విస్తృతంగా జరుగుతున్నాయని.. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, నాయకులు శంకరప్ప, నర్సారెడ్డి దుర్గయ్య నర్సింలు పాల్గొన్నారు.

బండరాయి మీద పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-అమీన్‌పూర్

పాత ఇనుపరాడ్లు సేకరించుకునేందుకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు బండరాయి మీద పడి మృతి చెందిన ఘటన అమీన్‌పూర్‌లో జరిగింది. మృతుని కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. టేక్మాల్ మండల పరిధిలోని వెంకట రావ్‌పూర్ తండాకు చెందిన హరిచందర్ (45) ఇరవై ఏండ్లుగా అమీన్‌పూర్ పరిధిలో నివాసం ఉంటున్నారు. కాగా శుక్రవారం రాత్రి పాత ఇనుప రాడ్లు సేకరించేందుకు వెళ్లగా.. టిప్పర్ నుంచి బండరాయిని కిందకు జారవిడిచే క్రమంలో హరిచంద్ బండరాయి కిందపడి మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

జంతు సంక్షేమానికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జంతు సంక్షేమంపై పశు సంవర్ధక శాఖ ముద్రించిన కరపత్రాన్ని అదనపు కలెక్టర్ రాజార్షి షా తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జంతువుల పట్ల కరుణ చూపాలన్నారు. జంతు సంక్షేమం కోసం ప్రభుత్వం జంతుహింస నివారణ చట్టం తీసుకొచ్చిందని, ఆ చట్టాన్ని ప్రతి ఒక్కరు విధిగా పాటించాలన్నారు. మానవుల అవసరాలకు అనుగుణంగా అడవులు నరకడం, కొండలు, నదులు, సరస్సులు ఆక్రమించుకోవడం వల్ల జంతుజాలం అంతరించడంతో ప్రకృతి సమతుల్యత కోల్పోయి పలు వైపరీత్యాలకు దారితీస్తుందని తెలిపారు. మానవ తప్పిదాలతో జంతుజాలం తమ ఉనికిని కోల్పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జంతు రక్షణకు వన్యప్రాణి సంరక్షణ చట్టం, జంతు హింస నివారణ చట్టాలను చేస్తూ జంతు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందన్నారు. ఈ చట్టం మేరకు జంతు వులను, పక్షులను, నీటిలో జీవించే జలచరాలను హింసించి, హాని కలిగించినట్లైతే శిక్షార్హులు అవుతారన్నారు. వీధుల్లో తిరిగే జంతు వుల పట్ల కరుణ చూపించాలని, హింసకు గురి చేయరాదని, పక్షులు నివసించే చెట్లను నరకవద్దని, పశువులు జంతువులు, పక్షులను రవాణా చేయునప్పుడు తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలను పాటించాలన్నారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగనిరోధక టీకాలు వేయించాలని సూచించారు. డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ గాయత్రీ దేవి, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా. వసంత కుమారీ, డీపీఓ సురేష్ మోహన్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.15 లక్షలతో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం



నవతెలంగాణ-పటాన్‌చెరు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించే ప్రక్రియలో భాగంగా.. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యను అభ్యసిస్తూ ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న 1947 మంది విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు కోసం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 15 లక్షల రూపాయల ఆర్థిక చేయూతనందించారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులతో పదో తరగతి ఫలితాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణతా శాతం పెంచే విధంగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు 75 రోజులపాటు అల్పాహారం అందించేందుకు రూ.15 లక్షల ఆర్థిక సాయం అందించినట్టు తెలిపారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే కోటి రూపాయల అంచనా వ్యయంతో విద్యార్థులందరికీ ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు. దీంతోపాటు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా 55 ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణ, ఏకాగ్రతతో చదివి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలువాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు జెమిని కుమారి, విజయ, పీపీ రాథోడ్, బీఆర్ఎస్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, బండి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ డబుల్ ఇండ్లు కేటాయించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం డబ్బులను కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఏరియా కమిటీ సభ్యులు మహిపాల్ మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కొంతమంది ఇళ్లు ఉన్న వారికే కేటయించారని ఇది సరికాదని.. అర్హులైన నిరుపేదలకే ఇండ్లు కేటాయించాలన్నారు. తక్షణమే ప్రభుత్వం సర్వే చేసి అనర్హులను గుర్తించి.. వారి ఇండ్లను రద్దు చేయాలన్నారు. అర్హులైన పేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ లేదా ఇంటి స్థలం కేటాయించి ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం మూడు లక్షల రూపాయాలు ఇచ్చి ఇళ్ల కట్టించాలని డిమాండ్ చేశారు. అలాగే హెూతి(కే) లో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి కాకపోవడం ఏంటని ప్రశ్నించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఏఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. అనర్హులకు వచ్చిన ఇళ్లపై విచారణ,ఇళ్ళు లేని వారికి ఇళ్ళు, లేదా స్థలాల విషయంపై అధికారులకు నివేదిస్తామని, న్యాయం జరిగేలా చూస్తామనగా.. ధర్నా విరమించారు. సీపీఐ(ఎం) నాయకులు సలీమోద్దీన్, బక్కన్న, శాంతమ్మ, యాదుల్, రాజు నజీర్, నరసింహులు, రాములు, చంద్రకళ రాములమ్మ తదితరులు,పేదలు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి

నవతెలంగాణ-కంగ్టి

నిమ్జ్ నిర్వాసితులను మోసం చేస్తూ బోరోఫామ్ ల్యాండ్ యాజమాన్యం అక్రమంగా భూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నదని.. ఆ రిజిస్ట్రేషన్లను తక్షణమే రద్దు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మాణిక్యం, బీఎస్పీ తాలుకా ఇన్‌ఛార్జి బోర్గి బీమన్న గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లా డుతూ.. గతంలో చౌకన్పల్లి, చాప్టా, బోర్గి, గ్రామాల్లో ఎంపీ బి.బి పాటిల్ అనుచరులు ఈ ఏరియాలో కంపెనీ ఏర్పాటు చేస్తామని మోసం చేసి రైతుల వద్ద అక్రమంగా వందల ఎకరాలు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారన్నారు. వాటిని రద్దు చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేశారన్నారు. ప్రస్తుతం రైతులు ఆ 400 ఎకరాల పట్టా భూముల్లో సాగు చేస్తున్నా రన్నారు. ఆ భూములను నిమ్జ్ వారు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై, ఎంపీ అనుచరుల నుంచి నిమ్జ్ బోరోఫామ్ ల్యాండ్ యాజమాన్యానికి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఆరోపించారు. ఈ రిజిస్ట్రేషన్లు ఆపి రైతుల భూములు రైతులకు దక్కేల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిప క్షంలో రైతుల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. నారాయణఖేడ్ ఏరియా కమిటీ కన్వీనర్, చిరం జీవి, అంబేద్కర్ తాలుకా అధ్యక్షులు కాన్సిరాం, సామాజిక ఉద్యమకారుడు గాజులపాడ్ సంతోష్ కుమార్, బీఎస్పీ మండల నాయకులు, అనీల్ కుమార్, కేవీపీఎస్ మండలా ధ్యక్షులు, రాహుల్, కార్యదర్శి సిద్ధు, బీఆర్ఎస్ నాయకులు బోర్గి, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

అధిక పన్ను వసూళ్లపై నాయకుల ఆగ్రహం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



సామాన్య ప్రజలపై అధిక పన్నులతో భారం వేయడం సమంజసం కాదని కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బొల్లారం మున్సిపాల్టీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపాల్టీలోని గృహ యజమానులపై అడ్డగోలుగా పెద్ద మొత్తంలో పన్నులు వసూలు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్యుడిపై ఏ విధంగా పన్నులు అధిక మొత్తంలో పన్నులు వేస్తున్నారని ప్రశ్నించారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తే సమాధానం లేదన్నారు. ఓవైపు కరోనా పరిస్థితులను దాటుకొని ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్న పేద ప్రజలు, అధిక పన్నులు కట్టలేని స్థితిలో ఉన్నారని ఇలాంటి సమయంలో అధిక పన్నులు వసూలు చేయడం సబబు కాదని సూచించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పన్నులు తగ్గించి పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రారెడ్డి, చక్రపాణి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదులకు క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-సంగారెడ్డి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శశిధర్‌రెడ్డి ప్రారంభించారు. న్యాయవాదులు మొహమ్మద్ నిజాముద్దీన్ రషీద్, సుభాష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



ప్రత్యేక తరగతులతో విద్యార్థులకు బోధన

నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి ప్రత్యేక తరగతుల్లో భాగంగా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠాలు బోధిస్తున్నారు. కాగా విద్యార్థులు ఈ క్లాసులను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ర్యాంకులు సాధించాలని హెచ్‌ఎం సచ్చితానందరెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం ఇస్తు న్నారు. ఉపాధ్యా యులు వెంకట్‌రెడ్డి, రాము, ఇంద్రసేనారెడ్డి, భాస్కర్ విద్యార్థులు ఉన్నారు.

నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-జహీరాబాద్



నిరుపేదలకు తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటున్నదని మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కోహిర్ మండలం దిగ్వాల్ గ్రామానికి చెందిన పున్యమ్మ భర్త యేసురత్నం ఇటీవలే మృతి చెందాడు. మృతునికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఇంటిపెద్ద మరణంతో వారి కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి పున్యమ్మ తీసుకెళ్లింది. తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది. దీనికి తోడు ఆ కుటుంబానికి రైతుబంధు కూడా రావడం లేదని ఎమ్మెల్యేకు తెలిసింది. దీంతో ఆయన వెంటనే స్పందించి.. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే మంత్రి హరీశ్‌రావు స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి డీఎంఎఫ్‌టి ఫండ్ నుండి రూ.5 లక్షలను మంజూరు చేశారు. ఈ చెక్కును శనివారం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ మల్కాపురం శివ కుమార్, అధికారులు టీఆర్‌డిఓహెచ్ శ్రీనివాస్‌రావు సంగారెడ్డి, బి నర్సింహ రావు జిల్లా వ్యవసాయ అధికారి, నవీన్ వ్యవసాయ అధికారి తదితరులు ఉన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నారాయణఖేడ్

నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్‌లో కందుల కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే రైతుబంధు, రైతుబీమా, ప్రతీ మండలంలో పంటల నిల్వకోసం గోదాములను ఏర్పాటు చేస్తున్నదాన్నరు. కాగా కందులకు మార్కెట్ మద్దతు ధర రూ.66,00 గా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యేని డీసీఎంఎస్ సిబ్బంది సన్మానించారు. మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సువర్ణ షేట్కార్, వైస్ ఛైర్మెన్ విజయ్ బుజ్జి, ఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్‌లు, ఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, కల్హేర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మాజిద్, స్వప్న అభిషేక్ షేట్కార్, చాప్ట సర్పంచ్ సంగమ్మ సంగప్ప, మున్సిపల్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు గౌస్ చిస్తి తదితరులు పాల్గొన్నారు.

ఆక్సిజన్ పార్కులో ఓపెన్ జిమ్ ప్రారంభం

నవతెలంగాణ-నారాయణఖేడ్



మున్సిపాల్టీ, పట్టణ కేంద్రంలో గల ఆక్సిజన్ పార్క్‌లో రూ.13 లక్షల వ్యయంతో ప్రజారోగ్యం దృష్ట్యా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను శనివారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో శరీర ధాదుర్యం లేక అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారన్నారు. పార్క్‌కు వాకింగ్ వచ్చే వారికి ఈ జిమ్ ఉపయోగకరమన్నారు. ప్రతీ రోజు కాస్త సమయాన్ని వ్యాయమానికి కేటాయించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ విజయ్ బుజ్జి, మున్సిపల్ ఛైర్మెన్ రుబీనా నజీబ్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ పరుశురాం కౌన్సిలర్ మాజిద్, స్వప్న అభిషేక్ షేట్కార్,నర్సింలు,ఖేడ్ మంద పార్టీ అధ్యక్షులు పరమేష్,మున్సిపల్ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, బీఆర్ఎస్ మున్సిపల్ మైనారిటీ అధ్యక్షులు గౌస్ చిస్తి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కురుమలు అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

కురుమ సంఘం సోదరులు తమ హక్కులపై నిరంతరం పోరాడుతూ.. ప్రస్తుత రాజకీయాల్లో తమదైన పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు బూరుగడ్డ నగేష్ అన్నారు. అమీన్పూర్ మున్సిపాల్టీ, మండలానికి సంబంధించిన కురుమల ఆత్మీయ సమ్మేళనం బాలాజీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించగా.. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కురుమ సంఘానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం ఆధ్వర్యంలో నిరంతరం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర ఆర్థిక మంత్రివర్యులు తన్నీరు హరీశ్‌రావు సహకారంతో తమ సంఘం పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును పొందిందన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాల్లో ఇప్పటికీ కమిటీలు పూర్తి చేసుకోవడం జరిగిందని.. దానిలో భాగంగానే ఈరోజు అమీన్ పూర్ మున్సిపాలిటీ మరియు అమీన్ పూర్ మండలం ప్రత్యేక కమిటీలను నియమించినట్టు తెలిపారు. నూతనంగా ఏర్పడ్డ అమీన్‌పూర్ మున్సిపాలిటీ మరియు మండల కమిటీలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ నూతన కార్యవర్గ అధ్యక్షులుగా బైంసా సుధాకర్ యాదవ్, కార్యదర్శి మల్లేష్‌తోపాటు వారి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అదేవిధంగా అమీన్‌పూర్ మండలాధ్యక్షునిగా బండల రమేష్‌తోపాటు నూతన కార్యవర్గాన్ని నియమించుకోవడం ఎంత సంతోషకరమని నగేష్ అన్నారు. ఈ సమావేశంలో కురుమ సంఘం నాయకులు తాటిపల్లి పాండు, కురుమ సంఘం ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య, నాయకులు పట్నం రాజుతో పాటు అమీన్ పూర్ మున్సిపాల్టీ మరియు అమీన్‌పూర్ మండలం కురుమ సంఘం సోదరులు తదితరులు ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.

పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని బీజేపీ సీనియర్ నేత కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొల్లారం మున్సిపల్ పరిధిలో ఎంతోమంది వలసలు వచ్చి ఇల్లు కట్టుకొని కార్మికులుగా పనిచేస్తూ నివసిస్తున్నారన్నారు. కాగా వారికి ఎన్నడూ లేని విధంగా రూ.500 ఇంటిపన్నును ఐదువేలు చేశారన్నారు. ఇంత డబ్బులను నిరుపేదలు ఎక్కడి నుంచి తెచ్చి కడుతారని మండిపడ్డారు. పెంచిన ఇంటి పన్నులను వెంటనే సవరించి తగ్గించాలన్నారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యురాలు టీ.మేఘనా రెడ్డి,మహిళా మోర్చా అధ్యక్షు రాలు డి.స్రవంతి రెడ్డి, శారద, బొల్లారం బీజేపీ ప్రధాన కార్యదర్శి నల్లోల అరుణ్ కుమార్, రోహిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-రామచంద్రపురం

మధ్యాహ్న భోజన కార్మికులు, స్కావెంజర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నిరుడు సాయిలు డిమాండ్ చేశారు. బీహెచ్ఈఎల్ టౌన్షిప్ ఏఐటీయూసీ యూనియన్ ఆఫీసులో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సాయిలు పాల్గొని మాట్లాడారు. 30 ఏండ్లనుంచి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, స్కావెంజర్ల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.3000 ఇంతవరకు ఇవ్వలేదన్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ అటెండర్లు గానీ, టెక్నీషియన్స్ గానీ, స్వీపర్సు గానీ, ఫోర్త్‌క్లాస్ ఎంప్లాయిస్‌ని గానీ నియమించలేని స్థితిలో కేసీఆర్, నరేంద్ర మోడీ ప్రభుత్వాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాల తీరుకు నిరసనగా ఈనెల 27న తలపెట్టిన చలో కలెక్టరేట్‌కు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరాకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోనాయకులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, అశోక్ రాజ్ కుమార్, నరసింహులు, జి.మాధవి, పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ బొర్రా ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని 18 లక్షల కుపైగా విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్ మెం ట్ విడుదల చేయాలన్నారు. లేని యెడల ప్రగతి భవన్ ముట్టడికి వెనుకాడబోమని హెచ్చరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ రాజేశ్వర్ రావు దేశపాండే, బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, బీజేపీ పట్టణాధ్యక్షులు ప్రసాది రవి శంకర్, స్థానిక కౌన్సిలర్లు నాగరాజు, వాసు, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు వినోద్, కంది మండల అధ్యక్షులు దేవేందర్, కొండాపూర్ మండల అధ్యక్షులు రాజేందర్, సదాశివపేట మండలాధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ ఒక వరం

రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు మల్లేష్‌ముదిరాజ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలోని కాళ్ళాకల్ గ్రామానికి చెందిన ఇద్దరికి మంజూరైన రూ.95 వేల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నత్తి లావణ్య మల్లేష్‌ముదిరాజ్, తాజామాజీ ఇంచార్జ్ సర్పంచ్ ఎస్పీ కాళీదాసన్, ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, బంటు శ్రీశైలం, రాగం దుర్గేష్, గానుగు వెంకటేశ్, వర్గంటి మురళి పాల్గొన్నారు.

పట్టణ వ్యాపారవేత్తలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

సంగారెడ్డి డీఎస్పీ రవీంద్రరెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ వ్యాపారవేత్తలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సంగారెడ్డి డీఎస్పీ రవీంద్రరెడ్డి తెలిపారు. శనివారం సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో వ్యాపారవేతలు, యాజమాన్యాలతో పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి రవీంద్రరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల వల్ల నేరాలు నియంత్రించవచ్చునన్నారు. అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని లేని ఎడల వారికి నోటీసులు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వ్యాపారులు హాజరయ్యారు.

గిరిజన భూసమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని రాఘవాణి తాండ గిరిజన తండావాసుల భూముల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం పేట మండల పరిధిలోని రాఘవాణి తండాలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తండా వాసులతో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండావాసులు ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే ఉంటూ వ్యవసాయం చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నామని, మా భూములను మాకే ఇప్పించేలా చూడాలని ఎమ్మెల్యేతో వేడుకున్నారు. దీంతో గిరిజనులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, నాయకులు వేణుగోపాల్ గౌడ్, సుభాష్ గౌడ్, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డి దేవేందర్, అశోక్, అనంతరావు, శ్రీశైలం, పునయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు తండావాసులు ఉపసర్పంచ్ రమేష్ నాయక్, గోపాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్, ఫుల్ సింగ్, రాజు నాయక్, రవి నాయక్, నెహ్రూనాయక్, సంగమేష్ నాయక్, రంజిత్ తండావాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

వయసుకు రిటైర్మెంట్ లేదు

- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి







నవ తెలంగాణ-మెదక్ టౌన్

వయస్సుకు రిటైర్మెంట్ లేదని వయస్సు పైబడినా యువకుల్లా క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనడం ముదాహమని, నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తారని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. మనం చిన్నప్పుడు ఎన్నో క్రీడలు ఆడామని, నేడు యువత చరవాణిలను, వీడియో గేమ్స్‌కు ఇచ్చిన ప్రాధాన్యత క్రీడలకు ఇవ్వడం లేదని అన్నారు. శనివారం ఇందిరాగాంధీ స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహించే నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తొమ్మిదో తెలంగాణ స్టేట్ ఛాంపియన్ షిప్-2023 అథ్లెటిక్ క్రీడా పోటీలను జ్యోతి వెలిగించారు. క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 35 నుంచి 95 సంవత్సరాల వయస్సు పైబడినవారు ఈ అథ్లెటిక్స్ పోటీలో పాల్గొనడం విశేషమన్నారు. 25 జిల్లాల నుంచి 23 క్రీడా అంశాలతో 715 మంది క్రీడాకారులు ఈ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ గెలుపొందిన వారు ఫిబ్రవరి 15, 16 న హర్యానాలో జరిగే అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అక్కడ మంచి ప్రతిభ కనబరిచిన వారికి సన్మానిస్తామని తెలిపారు. వయస్సుతో సంబంధం లేకుండా 'కృష్ణా.. రామ' అనే వయసులో హై జంపు, లాంగ్ జంపు పోటీల్లో పాల్గొన్న వారిని చూసి యువత స్ఫూర్తి పొందాలని కోరారు. క్రీడల ద్వారా శారీరక ధృఢత్వం కలిగి ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత మెదక్ జిల్లా కేంద్రం ఏర్పడి ఏడున్నర కోట్లతో సింథటిక్ ట్రాక్‌ను ఏర్పరచుకొని నేడు అథ్లెక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ హాస్టల్ ఆవశ్యకత అవసరముందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏప్రిల్ మాసంలో జిల్లాకు వచ్చే అవకామేశముందని, ఆ సందర్భంగా క్రీడాకారుల హాస్టల్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. వచ్చే స్పోర్ట్స్ మీట్ మెదక్‌లో పెట్టేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్ లో పాల్గొని షాట్ పుట్ వేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ ఆర్గనైజషన్ కమిటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజ్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్, మర్రి లక్ష్మణా రెడ్డి, కౌన్సిలర్లు రాగి వనజ, ఆర్కే శ్రీనివాస్, లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, ప్రవీణ్ గౌడ్, కృష్ణ గౌడ్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మ కమిటీ డైరెక్టర్ బందారు భిక్షపతి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రముఖ స్టేబుల్ ఫార్మా వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని వైద్య సేవలను పొందాలని ఆత్మా కమిటీ డైరెక్టర్ బందారు భిక్షపతి సూచించారు. శనివారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని ఆర్ఎంపీ డాక్టర్ బాలేష్ ప్రథమ చికిత్సాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ స్టేబుల్ ఫార్మ్ ఆధ్వర్యంలో ఉచిత బీపీ, షుగర్, పలు రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగానే మందులను కూడా ఇవ్వనున్నట్టు తెలిపారు. బీపీ, షుగర్ లాంటి వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, 12వ వార్డు సభ్యులు బాలేష్, ఫార్మసిస్టు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ఆవిష్కరణ





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) 2023 నూతన సంవత్సర డైరీని తూప్రాన్ విద్యుత్ శాఖ డీఈ రాజేందర్ ఆవిష్కరించారు. శనివారం తూప్రాన్ విద్యుత్ శాఖ డీఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఈ రాజెందర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో విద్యుత్ రంగానికి అన్ని రకాలుగా తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూఈఈయూ సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ. మహెందర్‌రెడ్డి, కార్యదర్శి గుడాల రవీంద్రప్రసాద్, అధ్యక్షులు నర్సింలు, స్వామి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఎస్ఈ జానకిరాములు చేతుల మీదుగా తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) 2023 డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. రాబోయే కాలంలో విద్యుత్ రంగానికి అన్ని రకాలుగా తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూఈఈయూ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, కార్యదర్శి గుండాల రవీంద్ర ప్రసాద్, నాయకులు చంద్రభాను, స్వామి, రాజిరెడ్డి, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

చాముండేశ్వరి ఆలయానికి పోటెత్తిన భక్తులు

- మాఘ అమావాస్య సందర్భంగా మంజీరలో భక్తుల పుణ్య స్నానాలు
- భక్తులకు అమ్మవారి ఉచిత దర్శనం కరువు
- ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిదే హవా



నవతెలంగాణ-చిలిపిచేడ్

మాఘ అమావాస్యను పురస్కరించుకుని మెదక్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చిలిపిచేడ్ మండలంలోని చిట్కుల్ మంజీరానది చెంతన వెలసిన శ్రీచాముండేశ్వరి ఆలయానికి శనివారం మాఘ అమావాస్య సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయంలోకి భక్తులకు ఉచిత దర్శనం కరువైందని భక్తులు ఆవేదన వ్యక్తంచేశారు. ఏ ఆలయానికి వెళ్లినా ఉచిత దర్శనం ఉంటుందని, ఇక్కడ మాత్రం భక్తులకు అమ్మవారి ఉచిత దర్శనం లేకుండా చేయడం కోసం ఇతర ప్రాంతాలకు చెందిన వారే పెత్తనం చెలయిస్తారని భక్తులు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు. ఇదిలాఉండగా ప్రాంతీయ వాసులే కాకుండా ఇతర రాష్ట్రాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఆలయానికి అధిక ఆదాయం ఉన్నా ఆలయాన్ని ప్రభుత్వం దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకోకపోవడం పట్ల భక్తులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.. ఈ కార్యక్రమంలో డీఎస్పీ యాదగిరి రెడ్డి, నర్సాపూర్ సీఐ షేక్ లాల్ మదర్, ఎస్సై మహమ్మద్ గౌస్, సిబ్బంది పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించుకున్న ఎంపీ



నవతెలంగాణ-చేగుంట

మాఘ అమావాస్య సందర్భంగా శనివారం జరిగిన కర్నాల్‌పల్లి రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. 23వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు తీసుకొని, వేద పండితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలయ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఆలయాలకు దూప దీప నైవేద్యాలకు నిధులు కేటాయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసుల శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచ్ అబ్రమైన మల్లయ్య, సొసైటీ చైర్మన్లు కొండల్ రెడ్డి, మేకల పరమేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బిక్షపతి, గణేష్, పోతుల రాజ్యం, బిక్షపతి, పోతుల ఎల్లం, శంకర్, ప్రవీణ్ , పోచయ్య, ఎల్లం, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల్లో లక్షలాది భక్తుల పుణ్యస్నానాలు







వన దుర్గమ్మను దర్శించుకున్న అశేష భక్త జనం

నవతెలంగాణ-పాపన్నపేట

రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన ఏడు పాయల వనదుర్గామాత సన్నిధిలో మాఘ అమావాస్య పర్వదినం సందర్భంగా శనివారం మాఘ అమావాస్య స్నానాలాచరించేందుకు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, హైదరాబాద్, తదితర ప్రాంతాలకు చెందిన దాదాపుగా లక్షలాదిగా భక్తులు వివిధ వాహనాలలో తరలి వచ్చి మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఏడుపాయల మంజీరాలో పుణ్య స్నానాలాచరిస్తే సకల పాపాలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. వనదుర్గాదేవి గర్భాలయంలో ఉదయాన్నే 5 గం.కు ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక పూజలు, మంగళ హారతి, పంచామృతాలు, అభిషేకాలు, పట్టు వస్త్రాలు, విశేష పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. క్యూ లైన్‌లలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గామాతకు భక్తులు ఓడి బియ్యం, తల నీలాలు సమర్పించారు. సంతానం లేని భక్తులు సంతాన గుండంలో స్నానాలాచరిస్తూ తమతమ మొక్కలు చెల్లించుకున్నారు. కొంత మంది భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. బోనాల ముందు డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేశారు. ఏడుపాయల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ ఎస్.బాలాగౌడ్, ఈఓ సారా శ్రీనివాస్, మెదక్ డీఎస్పీ సైదులు ఆధ్వర్యంలో, పాపన్న పేట ఎస్ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఉప్పరి వెంకటేశం, అరె మోహన్ రావు, ఉప్పరి పెంటయ్య, ఎన్. సాయిలు, రాగి చక్రపాణి, కె.యాదాగౌడ్, ఎన్. సిద్ధిరాములు, బి.మానెమ్మ కిషన్, ఎం.నాగ భూషణ్, ఆర్.బాగారెడ్డి, ఆర్.శంకర్ శర్మ, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్ శర్మ, నరేష్, మహేష్, రమేష్, బలరాం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలి


మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

మాఘ అమావాస్య సందర్భంగా ఏడుపాయలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పుణ్య స్నానాలు చేసే విధంగా చూడాలని మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. ఏడుపాయలలో ఆలయ ప్రాంగణాలలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును పర్యవేక్షించడమైనది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పుణ్య స్నానాలు ఆచరించడానికి వచ్చిన భక్తులకు పలు సూచనలు చేశారు. భక్తుల కొరకు ఏర్పాటుచేసిన స్నానాల ఘట్లను ఉపయోగించుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో దిగకూడదని, భక్తులు అధిక సంఖ్యలో ఉంటారు కనుక భక్తులు వారి వారి విలువైన వస్తువులను జాగ్రతగా ఉంచుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కోరారు. వాహనాల పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణ కొరకు తగు చర్యలు తీసుకోవడమైనదని తెలిపారు. భక్తులు పోలీసు వారి సూచనలు సలహాలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారి దర్శనం తదితర కార్యక్రమాలు ముగించుకుని వెళ్లాలని కోరారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ సైదులు, మెదక్ రూరల్ సీఐ విజయ్, అల్లాదుర్గం సి.ఐ.జార్జ్, తూప్రాన్ సీఐ శ్రీధర్, నర్సాపూర్ సీఐ షేక్ లాల్ మదర్, పాపన్నపేట ఎస్ఐ విజయ కుమార్, ఆయా సర్కిళ్లలోని ఎస్ఐలు జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు సదరం క్యాంప్

నవతెలంగాణ-మెదక్ రూరల్ : జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వికలాంగులను గుర్తించి అర్హత గలవారికి సదరం ధ్రువపత్రం అందజేయుటకు తేదీలను పప్రకటించినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలిపారు. జనవరి 2023 మాసానికి సంబంధించి శారీరక, మానసిక వికలాంగులకు తేదీలను మీ సేవ/ఈ సేవ కేంద్రాలకు కేటాయించామని ఆయన తెలిపారు. అర్హత గల వారు సమీపంలోని మీ సేవ, ఈ సేవ కేంద్రాలలో ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని రశీదు పొందాలన్నారు. కేటాయింపబడిన రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాన్నం 12 గంటల లోపు జిల్లా ఆసుపత్రిలో హాజరు కావాలని సూచించారు.

టీఎస్ ఐడీసీ చైర్మన్‌ను కలిసిన ఎంపీపీ నారాయణరెడ్డి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డిని హవేలీ ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి పథకాన్ని అమలులో భాగంగా హవేలీ ఘనపూర్ మండలానికి నిధులు సకాలంలో మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు ఎంపీపీ నారాయణరెడ్డి తెలిపారు. టీఎస్ ఐడీసీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డిని ఎంపీపీ నారాయణరెడ్డి ఘనంగా సన్మానించారు.

23న మెదక్‌లో రౌండ్ టేబుల్ సమావేశం

ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు యాదగిరి మాదిగ



నవతెలంగాణ-వెల్దుర్తి

మెదక్‌లో ఈ నెల 23వ తేదిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ సీనియర్ నాయకుడు మాసాయిపేట యాదగిరి మాదిగ శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రంలో అనాథలను ప్రభుత్వం విస్మరిస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అనాథ పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం విస్మరించిందన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి అనాథల హక్కులను నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనాథ బాలల హక్కుల పరిరక్షణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెట్లపల్లి యాదగిరి మాదిగ సర్గల పరుశరాములు మాదిగ , శేఖర్ మాదిగ, సత్యనారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు

ప్రాథమిక పల్లె దావఖానాకు శంకుస్థాపన



నవతెలంగాణ-చేగుంట

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పల్లె దావఖానాలు ఏర్పాటు చేసిందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. చేగుంట పట్టణ కేంద్రానికి రెండు పల్లె దావఖానాలు మంజూరయ్యాయి. శనివారం రైల్వే స్టేషన్ రోడ్‌లో బాలాజీ వెంచర్ పక్కన, మరొకటి మక్క రాజుపేట రోడ్డు ప్రాథమిక పాఠశాల ప్రక్కన రెండు ప్రాథమిక ఉప కేంద్రాలకు స్థానిక ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్ లతో కలిసి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు పల్లె దావఖానాలకు రూ.40 లక్షల నిధులతో నిర్మిస్తున్నామని, ఈ పల్లె దావఖానాలు త్వరలోనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్ నాగరాజుకు సూచించారు. ఈ పల్లె దావఖాన వల్ల గ్రామాల ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందుతుందన్నారు. అందుబాటులో డాక్టర్లు ఉండి వైద్య సేవలు అందిస్తారని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని సీఎం కేసీఆర్ పల్లె దావఖానాల ద్వారా సేవలను అందిస్తున్నారని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాం, పీఏసీఎస్ చైర్మన్‌లు మేకల పరమేష్, కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, డాక్టర్ అనిల్ కుమార్, ఫార్మసిస్ట్ పడగయ్య, పంచాయతీ సెక్రెటరీ రాణి, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, టెలికాం బోర్డ్ మెంబర్ సోమ సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పద్మశాలి సంఘం, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి

- సీడీపీఓ హేమా భార్గవి



నవతెలంగాణ-నర్సాపూర్ : కిశోర బాలికలు తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని సీడీపీఓ హేమా భార్గవి పేర్కొన్నారు. శనివారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, ఆర్ఎస్ ఎన్జీవోల ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆవంచ, చిన్నచింతకుంట, చిప్పల తుర్తి గ్రామాల్లో ప్రజలకు పిల్లలకు బాలల హక్కులపై, లింగ వివక్షత బాల్య వివాహాలు సేఫ్ టచ్ అన్‌సేఫ్ టచ్ పైన ఫిలిమ్ షో ద్వారా, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ సీడీపీఓ హేమా భార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ హేమా భార్గవి మాట్లాడుతూ బాలల హక్కులు బాల్యవివాహాల గురించి, లింగ వివక్షత వంటి వాటి గురించి ఫిలిం షో ద్వారా ప్రదర్శించామన్నారు. ఈ ఫిలిం షోలో చూసిన విషయాలు తప్పక అందరూ పాటించాలన్నారు. కిషోర్ బాలికలు రక్తహీనతను అధిగమించాలంటే మంచి పుష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలని హేమా భార్గవి సూచించారు. అరేస్ ఎన్జీవో ప్రతినిధి సునీత చిప్పల్ తుర్తి గ్రామ సర్పంచ్, శ్యామల లక్ష్మణ్ గౌడ్ సూపర్వైజర్లు సరళ కుమారి, సంతోష్ మాత, పోషణ అభియాన్, నర్సాపూర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బేతయ్య, చిన్నచింతకుంట సర్పంచ్ బుర్ర సురేష్ గౌడ్, ఆవంచ సర్పంచ్ కరుణాకర్, వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


కొప్పల్ ఉమా సంగమేశ్వర దేవాలయంలో భక్తుల కిటకిట

కోనేటిలో పవిత్ర స్నానాలు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్ : మాఘఅమావాస్య సందర్భంగా పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు సమీప కోనేటిలో పవిత్ర స్నానాలాచరించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, ఆకులు, అన్న పూజ, బిల్వార్చన తదితర పూజలు భక్తులు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడానికి వేకువజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పెద్ద శంకరంపేట ఎస్సై బాలరాజ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు చేపట్టారు.

ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు ఎంపీ నిధులు



నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండలంలోని బోనాల గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవనానికి మెదక్ ఎంపీ సొంత నిధుల నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేసినందుకు ముదిరాజులు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

భాషా పండితులను అప్ గ్రేడ్ చేయండి



నవ తెలంగాణ - సిద్దిపేట

భాష పండిట్, పిఇటీ పోస్ట్ లను అప్ గ్రేడ్ లుగా త్వరలో వెలువడే పదోన్నతుల షెడ్యూల్ లో చేర్చాలని కోరుతూ శనివారం జిల్లా జడ్పీ చైర్మన్ వేలేటి రోజాశర్మ కు భాషా పండితులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృభాషాభిమాని కేసీఆర్ ప్రపంచ మహాసభల సందర్భంగా భాషా పండితుల సమస్యను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చేలా కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాషా పండితుల సమస్యను మంత్రి హరీశ్ రావు దృష్టికి తీసుకవెళ్ళి, భాషాపండితుల, పిఇటీ లకు న్యాయమైన పదోన్నతులు జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటి మహేందర్, లింగం, రమేష్, నరేష్, శశికుమార్, చంద్రకాంత్ గౌడ్, ఉండ్రాళ్ల రాజేశం, గిరిజ, మాధవి, రామానుజ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల మృతికి సంతాపం



నవతెలంగాణ-మద్దూరు

ప్రీ వెడ్డింగ్ షుట్ కు వెళ్లి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన వరంగల్ జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లకు మద్దూరు ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేస్తూ 5 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మద్దూరు మండల ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు దొంతుల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఫొటోగ్రాఫర్‌కు ప్రమాద బీమా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాము, కళ్యాణ్, శివ, అరవింద ఫొటోగ్రాఫర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు గొట్టే పరమేశ్వర్, బూరుగు శంకర్, కొరి గింజ శేఖర్, దయాకర్, శ్రీకాంత్, పాకాల కిరణ్ కుమార్, షాదుల్లా, రోహిత్, బాబు, కొలుపుల రాము, శివ, శ్రీధర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామంలోని చెందిన వాలీబాల్ క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ శ్యామలకుమార్ క్రీడా దుస్తులను శుక్రవారం రాత్రి పంపిణీ చేశారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. తోట కుమార్, గుంటి దామోదర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న స్నేహితులు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం రాయవరం గ్రామానికి చెందిన గుల్లపల్లి శేఖర్ రెండు కిడ్నీలు ఫెయిల్ అయి కొన్ని నెలలుగా ఇబ్బందులు పడుతున్నారు. తనతో పదో తరగతి చదువుకున్న(2000-01) బ్యాచ్ విద్యార్థులు శనివారం శేఖర్‌ను పరామర్శించారు. అతని వైద్య ఖర్చుల నిమిత్తం రూ.75 వేలు అందించి మానవత్వం చాటుకున్నారు. చిన్ననాటి స్నేహితుడికి చేయూత అందించడంతో గ్రామస్తులు అభినందించారు. పిటివెం కటాపూర్ ఉప సర్పంచ్ వెంకట్ గౌడ్, శ్రీధర్, శ్రీనివాస్, వెంకటేశం, రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి



నవ తెలంగాణ-మిరుదొడ్డి

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ సిద్ది భారతి భూపతి గౌడ్ అన్నారు. శనివారం శనివారం మిరుదొడ్డి మండలం మల్లుపల్లిలో పంచాయతీ సిబ్బంది సహకారంతో వాటర్ ట్యాంకులను పరిశుభ్రం చేశారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి, వాటర్ మాన్ అరుణ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లేశం మరణం బాధాకరం



నవతెలంగాణ-తొగుట

తొగుట మాజీ ఉప సర్పంచ్ ముచ్చర్ల మల్లేశం అకాల మరణం చాలా బాధాకరమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. శనివారం తొగుటలో ఆయన పార్థీవదేహాన్ని దర్శించి సంతాపం ప్రకటించారు. అందరితలలో నాలుకగా ఉన్న మల్లేశం మరణం తీరని లోటని పేర్కొన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొంగరి నర్సింలు ముదిరాజ్, ఐఎన్టీయూసీ దుబ్బాక నియోజకవర్గం అధ్యక్షులు చిక్కుడు బాలమల్లు ముది రాజ్, దుద్దెడ యాదగిరి, కనకయ్య,విష్ణు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు, కళాకారుడు బొల్లం రాజేష్ తండ్రి బొల్లం నరసయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని సూరంపల్లి గ్రామ సర్పంచ్ అయ్యగారి నర్సింలు పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. సూరంపల్లి మాజీ ఎంపీటీసీ భీమయ్య గారి సత్యం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మాదాడి చంద్రారెడ్డి ,బైండ్ల అంజనేయులు, కళాకారుడు సందుర్ల శేఖర్, బొల్లం రాజకుమార్, బొల్లం అశోక్, నీరుడి రవి, బాల నర్సు తదితరులు పాల్గొన్నారు.

నాగమానసా దేవి వార్షికోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరులో స్వయంభూగా వెలసిన నాగమానసాదేవి 10వ వార్షికోత్సవం పురోహితులు ఆదిరాల సాయినాథ్ శర్మ చేతులమీదుగా నిర్వహించారు. అంతకు ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పురోహితులు గోవర్ధన రామాచారి, ఆలయ పూజారి శంబునిగారి అనందా చారి, గ్రామస్తులు సాదుల రాజు,చేగూరి నర్సింలు, షోలాపూర్ పర్శి, సుభాష్ పాల్గొన్నారు.

మార్చి వరకు రింగ్‌రోడ్డు పనులు పూర్తి కావాలి

- గజ్వేల్ రింగ్‌రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చుట్టూ చేపడుతున్న రింగ్ రోడ్డు పనులకు ఎన్ని అవరోధాలు వచ్చినా మార్చి చివరి కల్లా పూర్తి కావాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శనివారం గజ్వేల్ చుట్టూ 22 కిలోమీటర్ల కారులో తిరుగుతూ పనులను పరిశీలించి అనంతరం సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్ల లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ రింగ్ రోడ్డు విషయంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం పనికిరాదన్నారు. నాలుగు వరుసల రింగురోడ్డు పనులు నాణ్యతగా జరగాలని



22 కిలోమీటర్ల రింగ్ రోడ్డు పనులను నిర్మాణం చేపడుతున్న ఆర్ఎన్ కన్స్ట్రక్షన్ బాపినీడును కలెక్టర్ ఆదేశించారు. రింగ్‌రోడ్డు పనులు శరవేగంగా పూర్తి చేయాలని, అలసత్వం పనికిరాదని అన్నారు. గజ్వేల్ నుంచి చేగుంటకు వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న రింగురోడ్డుకు రైల్వే పనులు కొనసాగుతున్నాయని, ఇవి రైల్వే పరిధిలో ఉన్నాయని సంబంధిత శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే రైల్వే శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. రింగ్‌రోడ్డుచుట్టూ గ్రీనర్‌గా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యం రెడ్డిలకు కలెక్టర్ సూచించారు. సుందరీకరణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ రింగ్‌రోడ్డు పూర్తయితే గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ తగ్గే అవకాశం ఉంటుందని చెప్పారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ అండ్ బీఅధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచిం చారు. ఆర్ అండ్ బీ ఈ సుదర్శన్ రెడ్డి, డీఈ రామకృష్ణ, ఏడి సర్వేయర్ వినయ్ కుమార్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ విద్యాధర్ పాల్గొన్నారు.

సింగరాయ జాతరలో జనసంద్రం

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని కూరెళ్ళ, తంగళ్ళపల్లి, బస్వాపూర్, గుండారెడ్డిపల్లి గ్రామాల సరిహద్దులలోని సింగరాయ జాతర శనివారం జనసంద్రంగా మారింది. జిల్లా నుండే కాక వివిధ జిల్లాల నుంచి వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు సూర్యోదయానికి ముందే సింగరాయకొండకు చేరుకొని అక్కడ తూర్పు నుంచి పడమరకు పారే మోయతుమ్మెదవాగులో స్నానమాచరించి అనంతరం కొండపై ఉన్న స్వామివారిని దర్శించుకున్నారు. ఆ నదిలో స్నానమాచరిస్తే ఏవైనా చర్మ వ్యాధులు ఉన్న నశిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. స్వామి వారి దర్శనం అనంతరం భక్తులు తమవెంట తీసుకెళ్లిన భోజనాలు లేదా అక్కడే వంకాయ, చిక్కుడుకాయ లాంటి కూరగాయలతో చేసుకున్న వంటలతో భోజనాలను ఆరగించి సాయంత్రం



వరకు ఇండ్లకు చేరుకున్నారు. చెలిమె నీటిని సేకరించి వంటలను వండుకొని స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. మాజీ హౌజ్‌ఫెడ్ చైర్మన్, బీజేపీ నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి, ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజూలరెడ్డి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా అడిషనల్



డీసీపీ సందెపోగు మహేందర్, హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్, కోహెడ ఎస్సై నరేందర్‌రెడ్డి, అక్కన్నపేట ఎస్సై తాండ్ర వివేక్, కానిస్టేబుల్‌లు బందోబస్తులో పాల్గొన్నారు. ఈ జాతరలో కూరెళ్ళ గ్రామ సర్పంచ్ గాజుల రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కేసీఆర్, హరీశ్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

గ్రామంలో రోడ్డు నిర్మాణానికి రూ.1.23 కోట్లు మంజూరు చేసినందుకుగాను సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు చిత్రపటాలకు సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లిపల్లి గ్రామంలో శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జయశ్రీ రమేష్ మాట్లాడుతూ 1.3 మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించి నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. స్థానిక నాయకులు రమేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవ తెలంగాణ-దౌల్తాబాద్

రాష్ట్ర ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీశ్‌రావు, మెదక్ పార్లమెంటు ,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బండారు దేవేందర్ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నల్ల కనకరాజుకు రూ.60 వేలు, బోటుక అంజయ్యకు రూ.60 వేలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రమేష్ గౌడ్ ,వార్డ్ మెంబర్ నరసింహులు, బాల్ రెడ్డి లక్ష్మీనారాయణ, లచ్చయ్య, కిష్టయ్య, శివంది నరసింహులు, కరుణాకర్, నవీన్, రమేష్, మల్లయ్య, సత్తయ్య, నీరుడి నర్సింలు, మహేందర్, అంజయ్య, సాయిలు, మధు, రవి, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి మాతృ వియోగం



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని నాగపురి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవనబోయిన నారాయణ తల్లి లక్ష్మి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు, నల్లపోచమ్మ దేవాలయ చైర్మన్ డబ్బా సత్యం, వైస్ చైర్మన్ నర్సయ్య, ముదిరాజ్ కులపెద్దలు మనిషి పెంటయ్య, సురేష్ స్వామి , సత్యనారాయణ, శ్రీకాంత్, అజీత్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన అక్కారం అనసూయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం బీఎస్పీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నిత్యావసర సరుకులు, 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్, జిల్లా కార్యదర్శి కొండనోళ్ళ నరేష్, నియోజకవర్గ అధ్యక్షులు గూడూరి కర్ణాకర్, ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం, ప్రధాన కార్యదర్శి మొండి కర్ణాకర్, మండల అధ్యక్షులు అశోక్, గ్రామ నాయకులు కర్రోళ్ల బాలకిషన్, శ్రీగిరిపల్లి బాబు, మొద్దు అరుణ్, వంశీ, బుడ్డోళ్ల పోచయ్య, అక్కారం అంజయ్య, అక్కారం సత్తయ్య తదితరులున్నారు.

ఫొటోగ్రాఫర్స్ కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెద్దంకుల నాగరాజు గౌడ్, ఉపాధ్యక్షుడిగా లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా స్వామి, కోశాధికారిగా నరేష్, జాయింట్ సెక్రెటరీగా రవికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్స్‌కు అందుబాటులో ఉంటూ ఫొటోగ్రాఫర్స్ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, సురేందర్, బ్రహ్మాచారి, నరేష్, కృష్ణ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులను పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి మద్దూరు గ్రామాలలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ శనివారం పరిశీలించారు. టాయిలెట్స్ కిచెన్ షెడ్ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, పీఆర్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు

మంత్రిని కలిసిన ఏఎంసీ చైర్మన్



నవతెలంగాణ-ములుగు

ఇటీవల ములుగు మండలం వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మూడోసారి నియమితులైన జహంగీర్, రెండో సారి నియమితులైన వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, పాలక మండలి సభ్యులు శనివారం హైదరాబాదులో మంత్రి హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ వంటిమామిడి మార్కెట్ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు జూనియర్ పాషా, వర్గల్ మండల పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

కూడవెల్లిలో మాఘ స్నానాలు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పరిధిలోని అక్బర్‌పేట భూంపల్లి మండలం రామేశ్వరం పల్లిలో గల కూడవెల్లి రామలింగేశ్వరాలయానికి జరుగుతున్న మాఘమాస జాతరను పురస్కరించుకొని మొదటి రోజు శనివారం భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తారు. మాండవ్య నది (కూడవెల్లి వాగు)లో మాఘస్నానాలు ఆచరించి రామలింగేశ్వరుడి దర్శనం చేసుకున్నారు. ఐదు రోజులపాటు జరిగే జాతరకు భక్తుల తాకిడి పెరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసిందని చైర్మన్ పూజారి చంద్రం తెలిపారు.దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ,ఎస్ఐ బత్తుల మహేందర్ నేతృత్వంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి నిఘా పెంచారు.ఐదు రోజుల పాటు రామలింగేశ్వరుడికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామని అర్చకులు సాంకేత్ శర్మ చెప్పారు.

వినాయక మార్ట్‌పై కేసు నమోదు





నవతెలంగాణ-చేర్యాల

మండల కేంద్రంలోని వినాయక మార్ట్‌పై కేసు నమోదు చేసినట్లు లీగల్ మెట్రాలజీ జిల్లా అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రానికి చెందిన జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ తన అవసరం నిమిత్తం వినాయక మార్ట్‌లో పాండ్స్ కోల్డ్ క్రీమ్ 35 ఎంఎల్‌ను కొనుగోలు చేశాడు. దానిపై ఎంఆర్పీ రూ.49 ఉండగా కంప్యూటర్ బిల్లు మాత్రం రూ.56 చేశారని శనివారం 'నవతెలంగాణ దినపత్రిక' లో ప్రచురితమైన వార్తకు లీగల్ మెట్రాలజీ జిల్లా అధికారి శ్రీనివాస్ రెడ్డి స్పందించి వినాయక మార్ట్‌ను తనిఖీ చేసి మార్ట్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వివిధ దుకాణాలలో ఉన్న వస్తువులను ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మరాదని అలా అమ్మితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాలలో ఉన్న తుకాలపై ప్రభుత్వ స్టాంప్‌ను వేయించుకోవాలని దుకాణాదారులకు సూచించారు.

ఐకేపీ మండల సమైక్య సీసీల క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఐకేపీ మండల సమైక్య సీసీల క్యాలెండర్‌ను గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రవల్లి దయాకర్ హైదరాబాదులోని క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న ఎమ్మెస్ సీసీల సేవలు మరువలేవని కొనియాడారు. మహిళలు అభివృద్ధి చెందాలంటే మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఐకేపీ సీసీల అధ్యక్షుడు సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

టీఎల్ఎం మేళాకు ఎంపికైన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-తొగుట

ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శన చేయాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పి.రామ చంద్రా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్.కనకారెడ్డిలు సూచించారు. శనివారం తెలంగాణ విద్యా శాఖ ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్‌లో నిర్వహించిన మండల, జిల్లా స్థాయి టీఎల్ఎం మేళలో గణిత శాస్త్ర విభాగంలో యూపీఎస్ చందాపూర్, తెలుగు విభాగంలో పీఎస్ ఇందిరా నగర్ పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచారు. ఎంఈవో ఎస్ యాదవరెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వి.నరసయ్య, అంజలి, జి.మధులకు పీఆర్‌టీయూ మండల శాఖ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-చిన్నకోడూరు

మాఘ అమావాస్య పర్వదినం సందర్భంగా చిన్నకొడూరు మండలం సలేంద్రిలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో చిన్నకోడూరు ఎంపీటీసి పానుగంటి శారద రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకుడు సంగీత శర్మచే మహదేవునికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎంపీటీసీ పానుగంటి శారద మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మంత్రి హరీశ్ రావు సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పానుగంటి రమేష్, దేవాలయ చైర్మెన్, వంశపారంపర్య ధర్మకర్త పానుగంటి నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

దళితుల జనాభా ప్రకారం బడ్జెట్ కేటాయించాలి



నవతెలంగాణ-గజ్వేల్

దళితుల జనాభా ప్రకారం రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింది నిధులు కేటాయించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుకు డీబీఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు. శనివారం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో దళితుల జనాభా 20 శాతం పెరిగినందున పెరిగిన జనాభా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరినట్లు చెప్పారు. దళిత బంధు రెండో విడత లబ్దిదారుల ఎంపికను యుద్ధప్రతిపాదనకన పూర్తి చేయాలన్నారు. దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ చేయాలన్నారు. డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మైస రాములు, డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య



నవ తెలంగాణ-దౌల్తాబాద్

అప్పు బాధతో యువ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆ గ్రామానికి చెందిన సూరంపల్లి అశోక్(30) వానాకాలం సాగు చేసిన పత్తిలో తీవ్ర నష్టం రావడంతో మనస్థాపానికి గురైన శుక్రవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే అతన్ని వైద్యం కోసం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనం ద్వారా తరలించారు. చికిత్స పొందుతూ అశోక్ మృతి చెందాడు. మృతుడి భార్య సూరంపల్లి కావ్య ఫిర్యాదు మేరకు దౌల్తాబాద్ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మృతుడి కుటుంబానికి అండగా రజక సంఘం



నవతెలంగాణ -జగదేవ్‌పూర్

జగదేవ్‌పూర్ మండల పరిధిలోని మునిగడప గ్రామంలో మృతి చెందిన వడ్ల కొండ బాలేశం(25) కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జగదేవ్‌పూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ కోరారు. శుక్రవారం రాత్రి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మండల రజక సంఘం తరపున రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో ఎదిగిన కొడుకును మృత్యువు కబళించుకుపోవడంతో అనారోగ్యంతో మంచానపడిన తండ్రి వెంకటయ్య తల్లి బాలమణిలు దిక్కులేని వారయ్యారని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మానవతా హృదయంతో స్పందించి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. మండల రజక సంఘం ఉపాధ్యక్షులు జూపల్లి రాజశేఖర్, యాదగిరి, వెంకటయ్య శ్రీనివాస్ కోశాధికారి బాల్ నర్సయ్య, సంయుక్త కార్యదర్శి కనుకయ్య రాజయ్య రవి, కరుణాకర్, అలిరాజపేట రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు, పాండు రజక సంఘం నాయకులు జూపల్లి మహేశ్ పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం: ఎమ్మెల్సీ



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అంగడి బజార్ హనుమాన్ దేవాలయం వద్ద శనివారం అమావాస్య అన్నప్రసాద వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం దాదాపు మూడు వందల మందికి దాత కొమరవెల్లి సుధాకర్ మాధవి దంపతుల సౌజన్యంతో కీర్తి శేషులు కొమరవెల్లి పెంటయ్య జ్ఞాపకార్థం అమావాస్య అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడారు. అన్నదానం నిర్వహించిన కొమరవెల్లి సుధాకర్ మాధవి దంపతులను అభినందించారు. కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, సిద్ది బిక్షపతి, భద్రయ్య, కొమరవెల్లి సుధాకర్, సుధీర్, ప్రవీణ్, అయిత సత్యనారాయణ, రుక్మయ్య, శ్రీహరి, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, ఉమేష్, లచ్చులు, వెంకటేశ్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతరతో కళకళలాడిన దత్తాక్షేత్రం



నవతెలంగాణ-నంగునూరు

మాఘ అమావాస్య పురస్కరించుకొని నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో కొలువైన దత్తాత్రేయ స్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ధర్మకర్తలు, చీకోటి వంశస్తులు ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యం సమర్పించి జాతరను ప్రారంబించారు. ఆలయం యేడాదికి ఒకే రోజు తెరిచి ఉంచడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి పవిత్ర గుండంలో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. మహిళలు ఆలయ సమీపంలో ఉన్న మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. యువకులు రాజగోపాల్ పేట సరిహద్దులో ఉన్న గుబ్బడిగుట్ట ఎక్కి ప్రకృతి అందాలను తిలకిస్తూ పులకరించిపోయారు. చీకటి పడగానే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాన్ని మూసివేయడంతో జాతర ముగిసింది. అలాగే నంగునూరు, సిద్దన్నపేట, బద్దిపడగ తోపాటు వాగవతలి గ్రామల ప్రజలు సింగరాయ జాతరకు వెళ్లి మొక్కలు తీర్చుకొని. అక్కడే వనబోజనాలు చేశారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

టిప్పర్ ఢీకొడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం సాయంత్రం మాసాయిపేట మండల కేంద్రంలో నేషనల్ హైవే 44 చోటు చేసుకుంది ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... తూప్రాన్ నుంచి మాసాయిపేట వైపు ద్విచక్ర వాహనంపై మాసాయిపేట గ్రామానికి చెందిన రేపల్లె శ్రీనివాస్ వెళుతుండగా అదే దారిలో తూప్రాన్ నుంచి చేగుంట వైపు వెళుతున్న టిప్పర్ వెనుక నుంచి ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామం స్టేజ్ రాజీవ్ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కూన రాములు(57)ను మెరుగైన చికిత్స కోసం తరలిస్తున్న క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందారని పోలీసులు తెలిపారు. మృతుడి భార్య కూన లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ కొంరయ్య తెలిపారు.

బీఎల్ఓలకు ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-నిజాంపేట

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బీఎల్ఓలకు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలిచిన వారు మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే ముగ్గుల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను కలెక్టర్ చేతుల మీదుగా అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సుచిత్ర, చైతన్య, శ్వేత, బీఎల్ఓలు సునీత భార్గవి, లక్ష్మీనరసింహ, పద్మ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు

కౌన్సిల్ మీటింగ్‌లో కూర్చునేందుకు అనుమతించాలి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్‌లో తమకు కేవలం ప్రేక్షకులుగా కూర్చుని వీక్షించే అవకాశాన్ని కల్పించాలని కోరుతూ తూప్రాన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారులు, సామాజిక కార్యకర్త కె. శ్రీనివాసచారి శనివారం మున్సిపల్ కమీషనర్ మోహన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధిలో దూసుకుపోతుందన్న విషయం తెలిసి పట్టణ ప్రజలుగా ఎంతగానో సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇంత మంచి నాయకత్వం చేపట్టే కార్యక్రమాలను, సమావేశాలను వీక్షించే అవకాశం కల్పించాలన్నారు. సభలు, మీటింగ్‌లు ఎలా జరుగుతున్నాయో ప్రత్యక్షంగా చూసే అవకాశాన్ని ప్రతి నెల కొంత మందికి కల్పిస్తే రాబోయే ముందు తరాల వారు శిక్షణ పొందే అవకాశం కల్పించాలని కోరారు. ఈ నెలాఖరులో జరగబోయే తూప్రాన్ కౌన్సిల్ మీటింగ్‌కు తనతో పాటు మరో నలుగురికి అనుమతివ్వాలని కోరారు. పార్లమెంట్ ఉభయ సభలు, అసెంబ్లీ, విదాన సభల్లోనే విజిటర్స్ గ్యాలరీని ఏర్పాటు చేసినట్టుగానే జిల్లా పరిషత్, మండల పరిషత్‌లలో, మున్సిపాలిటీలలో జరిగే మీటింగ్‌లకు కూడా విజిటర్స్ గ్యాలరీలను ఏర్పాటు చేయాలని శ్రీనివాసచారి కోరారు.

గుండె పోటుతో యువకుడు మృతి



నవతెలంగాణ-తొగుట

గుండె పోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. శనివారం మండల కేంద్రానికి చెందిన రమోల్ల కర్ణకర్ (28) గుండె పోటుతో మృతి చెందాడు. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం తొగుట గ్రామానికి చెందిన గత కొన్ని ఏళ్లుగా హైదరాబాద్ కారు డ్రైవర్ గా, భార్య ల్యాండ్రి (బట్టలు ఇస్త్రీ) చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూన్నారు. శనివారం హైదరాబాద్ గుండె పోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య కవిత, కూతుర్లు దక్షణ్యాస్మరుతి, దీక్షితలు ఉన్నారు. కర్ణాకర్ మృతి చెందడంతో చిన్న పిల్లలు, భార్య అనాథలుగా మారారు. వారి కుటంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పావుల వడ్డీకే పాడి రైతులకు రుణాలు



పశువైద్యాదికారి డా.నల్ల రాకేష్ కుమార్

నవతెలంగాణ-మర్కుక్

పాడి రైతులకు ఆర్థిక చేయూత ఇవ్వాలనే లక్ష్యంతో కిషాన్ కార్డు పథకం ప్రభుత్వం చేపట్టిందని, ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకు లింకేజీ మాదిరిగా రుణాలను అందించనున్నట్లు మండల పశువైద్యాధికారి డా.నల్ల రాకేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలను మేతకు, దాణాకు, నీరు, విద్యుత్తు కోసం వినియోగించుకోవాలన్నారు. పాల కేంద్రాలలో పాలను విక్రయించే పాడి రైతులు కిసాన్ క్రెడిట్ కార్డుల పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాల కేంద్రాలలో పాలను వేయించే రైతులకు స్వల్పకాలికంగా రుణాలు సంయుక్తంగా అందించడం జరుగుతుందన్నారు. పాల సేకరణ కేంద్రాలలో సభ్యత్వం కలిగిన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పేద ప్రజల ఆరోగ్యం పట్ల ఎల్‌ఓసి సంజీవని

- వైద్య ఖర్చులకోసం రెండున్నర లక్షల ఎల్‌ఓసి అందజేత
- రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ఆరోగ్యపరంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు పొందేందుకు పేద ప్రజలకు ఎల్‌ఓసి ఒక సంజీవినిలా పనిచేస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన బిసబోయిన సత్యనారాయణ గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వైద్యం కోసం నిమ్స్ ఆస్పత్రిలో చేరడం జరిగింది. వైద్య ఖర్చులకోసం డబ్బులు లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి దృష్టికి రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి తీసుకురావడంతో వెంటనే స్పందించిన వంటేరు ప్రతాప్ రెడ్డి వైద్య ఖర్చుల కోసం ఎల్‌ఓసిని ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.2.50 లక్షల విలువ చేసే ఎల్‌ఓసిని సత్యనారాయణ కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ



నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందిస్తున్న తెలంగాణ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ఆపత్కాలంలో ప్రాణాలు నిలిపే సంజీవని లాంటిదన్నారు. ఆపదలో కష్టాల్లో ఉన్న వారికి ఈ డబ్బులు కొండంత అండగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి, నాయకులు మంచా శ్రీరామ్, చింతల ఆనంద్ ముదిరాజ్ తదతరులు ఉన్నారు.

కంటి వెలుగు బృహత్తర కార్యక్రమం

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ- చేగుంట

కంటి సమస్య నేటి రోజుల్లో భారంగా మారిందని, సీఎం కేసీఆర్ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రెండో విడత కంటి వెలుగును ప్రారంభించారని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండలం రాంపూర్ గ్రామంలో శనివారం రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని, తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి కంటి వెలుగు స్పందన గురించి అడిగి తెలుసుకున్నారు. కల్తీ ఆహారం తీసుకోవడంతోపాటు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నామన్నారు. అందులో కంటి సమస్య ప్రధానమైనదని, కళ్లు లేనిదే ఏ పని చేయలేమన్నారు. కంటివెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



ఎంపీపీ మాసల శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచ్ కాశపోయిన భాస్కర్, ఎంపీటీసీ బింగి గణేష్, పిఎసిఎస్ చైర్మన్ లు కొండల్ రెడ్డి, మేకల పరమేష్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, వైద్యాధికారి అనిల్, ఫార్మసిస్ట్ పడగయ్య, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగయ్యగారు రాజిరెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనుచూపులకు రక్ష 'కంటి వెలుగు'

ఆత్మకమిటీ డైరెక్టర్ తుక్కాపూర్ అంజనేయులు

నవతెలంగాణ-కొల్చారం

కనుచూపులకు రక్ష 'కంటి వెలుగు' పథకం అని కౌడిపల్లి డివిజన్ ఆత్మకమిటీ డైరెక్టర్ తుక్కాపూర్ అంజనేయులు అన్నారు. చివరి రోజైన శనివారం ఆయన తుక్కాపూర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా అత్యంత మానవీయ కోణంలో కంటి చూపు రక్షణ కోసం సీఎం కేసీఆర్ కంటి వెలుగు పథకం ప్రవేశ పెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి సారథ్యంలో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యులు మెరుగైన శస్త్రచికిత్సలు చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో 620 మంది ఉండగా అందులో 277 మందికి శస్త్ర చికిత్సలు చేసి కంటి



అద్దాలతో పాటు అవసరమైన మందులను అందజేయడం జరిగిందని ఎస్‌హెచ్‌ఓ సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివప్పగారి మాధవి శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి స్వాతి ప్రియ, వైద్య సిబ్బంది షఫీ హైమద్, మురళీకృష్ణ, సరోజ, మహేష్ గౌడ్, సుధా, తన్వీర్, ఆశా వర్కర్ సిహెచ్ లక్ష్మి, సిఎ లావణ్య, వార్డు సభ్యులు విశ్వపతి, సిద్ధప్ప, హన్మంతు, దానయ్య పాల్గొన్నారు.

మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచితంగా చేపపిల్లలను అందజేసి ఆదుకుంటున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రైవేటు అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోతారం గ్రామానికి చెందిన సుమారు 90 మంది మత్స్యకార సొసైటీగా ఏర్పడిన వారికి సభ్యత్వ నమోదు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను అందించి వాటితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలను ఇవ్వడమే కాకుండా వారికి అన్ని రకాల పరికరాలను అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్నందున వ్యాపారాన్ని అన్ని విదాల అభివృద్ధి చేసుకోవాలని, అందుకు నూతన పద్ధతులను అవలంభించి వ్యాపారాన్ని సాగిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రాగౌడ్, మెదక్ జిల్లా ఫిషరీస్ ఏడీ రజని, మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, పోతారం సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి, పర్కిబండ సర్పంచ్ పూల అర్జున్, శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్, నాయకులు కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కృత్రిమ గర్భధారణతో మేలు జాతి దూడలు

జిల్లా పశువైద్యాధికారి విజయ శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-రామాయంపేట

రామాయంపేట మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని రామాయంపేట మండల ఎంపీపీ బిక్షపతి, గ్రామ సర్పంచ్ దోమ చంద్రకళ ఇమ్మానియేల్, జిల్లా పశు వైద్యాధికారి విజయ శేఖర్ రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం జిల్లా పశు వైద్యాధికారి మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహించి, ప్రధానంగా కృత్రిమ గర్భాధారణ చేయడం వల్ల మేలు జాతి దూడలు పుట్టి అధిక పాల దిగుబడి ఉంటుందని రైతులకు తెలియజేశారు. సరైన సమయంలో పశువులలో ఎదను గుర్తించి కృత్రిమ గర్భాధారణ చేయడం మంచిదన్నారు. దున్నపోతు దాటించడం వలన గర్భకోశ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి పి శ్రీనివాస్, డాక్టర్ సుధాకర్, వెటర్నరి అసిస్టెంట్ రాజు, గోపాలమిత్ర సంతోష్ రెడ్డి, గ్రామ రైతులు బీరయ్య, బాబుమియా తదితరులు పాల్గొన్నారు

మోగి పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-జగదేవపూర్

వరి పంటలో మోగి పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వసంతరావు అన్నారు. మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో శనివారం రైతులతో కలసి వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పొలంలో కాండం తొలుచు పురుగు సోకి కాండం కింద భాగంలో లార్వా ఆశించడంతో మోగి పురుగు చనిపోతుందన్నారు. నివారణ కోసం వరి నాటిన 10 రోజులకు ఎకరాకు 10 కిలోల కార్బొ పురన్ 3 జి గుళికలు లేదా కర్తప్ హైడ్రో క్లోరైడ్ 4జి గుళికలు 8 నుంచి 10 కిలోలు వేయాలని తెలిపారు. గుళికలతో మోగి పురుగు నివారణకు రాని యెడల మొదటి పిచికారిగా కర్తఫ్హైడ్రో క్లోరైడ్ 50 శాతం ఎస్.పి మందును 2 గ్రాములు లీటరుకు లేదా మొరాజిన్ అనే మందు ఎకరానికి 50 మిల్లీలీటర్లు, లేదా వయోగో అనే మందు ఎకరానికి 100 మిల్లి లీటర్లు పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎయిఓ కిరణ్, రైతులు రాజిరెడ్డి, హనుమంత రెడ్డి, ప్రొడ్యూసర్ కంపెనీ సిఇఓ బాలరాజు, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

పంట చేలను ధ్వంసం చేస్తున్న పందులు

పందుల బెడద నుంచి కాపాడాలని రైతుల వేడుకోలు



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో వరి తదితర పంటల చేలలో ఊర పందులు స్వైర విహారం చేస్తున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నాటు వేసిన వరి, మొక్కజొన్న పంట పొలాల్లోకి ప్రవేశించి పంటలను ధ్వంసం చేస్తూ స్వైరవిహారం చేయడంతో పాటు దాడులకు ఎగబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు కాలం శ్రమించి లక్షల్లో పెట్టుబడులు పెట్టి పండిస్తున్న పంటలను నాశనం చేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పందుల బెడద నుంచి కాపాడాలని రైతులు కోయినేని నర్సయ్య, పోరండ్ల వెంకటేశ్వర్లు, చిగుళ్ల నర్సయ్య, షాపూరం రవి, గూడ లింగం, చిగుళ్ల చంద్రయ్య, పోరండ్ల ఆంజనేయులు, పోరండ్ల చంద్రయ్య వేడుకుంటున్నారు.

కునూరుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ అందజేత



నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు విష్ణు జగతి ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు మంగళపల్లి సత్యనారాయణ స్పోర్ట్స్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కుకునూరు పల్లి మండలంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చే పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి రూ.5 వేల నగదు అంద చేయనున్నట్టు ప్రకటించారు.

ఉపాధ్యాయ బదిలీల లోపాలను సవరించాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కనకయ్య

నవతెలంగాణ-సిద్దిపేట

టీచర్ల బదిలీలలో అనేక లోపాలున్నాయని, వాటిని సవరించకుండా బదిలీలు చేపడితే అర్హులైన టీచర్లు నష్టపోయే ప్రమాదం ఉన్నదని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కనకయ్య అన్నారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ప్రైమరీ స్కూల్‌కు ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలని, 50 నుంచి 70 మంది విద్యార్థులు ఉన్న ప్రతి ప్రైమరీ స్కూల్‌కు సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలన్నారు. 75 నుంచి 101 మంది విద్యార్థులు ఉన్న ప్రతి ప్రైమరీ స్కూల్‌కు ఐదుగురు ఉపాధ్యాయులతో పాటు ఒక ప్రైమెరీ స్కూల్ హెడ్మాస్టర్‌ను నియమించాలని కోరారు. జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు బదిలీలలో అవకాశం ఇవ్వాలని, జివో317 బాధిత స్పౌంజ్ కేసులను పరిష్కరించాలని, మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ఉపాధ్యాయులకు అదనంగా పాయింట్లు ఇచ్చి బదిలీలలో ప్రాధాన్యత ఇవ్వాలని, ఎస్‌జీటీ, పండితుల సమస్య పరిష్కరించాలని, ప్రతి యూపీఎస్‌కు ఒక పీఈటీని నియమించాలని కోరారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఐదు సంవత్సరాలు ఒకే చోట పని చేస్తే వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలని, లేనిచో హెచ్‌ఆర్‌ఏ, టౌన్‌కు దగ్గరగా ఉన్న వారికే సౌలభ్యం కలుగుతుందన్నారు. ప్రాధాన్యత కేటగిరీలలో తలసేమియా వ్యాధితో పాటు, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు కూడా అవకాశం ఇవ్వాలని, టీచర్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ ఇవ్వకుండా బదిలీలు, ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా ప్రైమరీ స్కూల్లో టీచర్ల కొరత తీవ్రంగా ఏర్పడి, ప్రాథమిక విద్య తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. దీని ప్రభావం హైస్కూల్ మీద పడుతుందని, ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించి, టీచర్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ఇచ్చి, బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ముచ్చర్ల మల్లేశం మరణం చాలా బాధాకరం

నవతెలంగాణ-తొగుట



తొగుట మాజీ ఉప సర్పంచ్ ముచ్చర్ల మల్లేశం అకాల మరణం చాలా బాధాకరమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం తొగుటలో ఆయన పార్థివ దేహాన్ని దర్శించి ఆయన మరణం పట్ల సంతాపం ప్రకటించారు. అందరితో కలివిడిగా వుండే మల్లేశం మరణం తీరని లోటని పేర్కొన్నా రు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు సుతారి రమేష్, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, టీచర్ నర్సింహారెడ్డి, భాస్కర్ గౌడ్, పబ్బతి వెంకట్ రెడ్డి, మల్లా రెడ్డి, ఆంజనేయులు, చెన్నారెడ్డి, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

సుకన్య సమృద్ధి యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

పథకంకు సంబంధించిన పాస్ బుక్కులు పంపిణీ చేస్తున్న సిబ్బంది..



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సుకన్య సమృద్ధి యోజన పథకం చిన్నారి తల్లి బంగారు భవితకు ఉన్నత భరోసా అందిస్తుందని సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి సర్పంచ్ జయశ్రీ రమేష్ అన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి పోస్ట్ ఆఫీస్ ద్వారా శనివారం గ్రామంలో పాస్ బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది మాట్లాడుతూ జనవరి 22, 2015వ తేదీన బేటి బచావో బేటి పడావో బాలిక శక్తి కార్యక్రమంలో భాగంగా సుకన్య సమృద్ధి యోజన అనే పొదుపు పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 10 సంవత్సరాలలోపు వయస్సు గల బాలికలకు ఈ ఖాతా తెరవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. 21 సంవత్సరాల కాల పరిమితి ఉంటుందని, ఆ తర్వాత వడ్డీతో పూర్తిగా సొమ్ము తిరిగి వస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని బాలికలు కలిగిన తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రమేష్, పంచాయతీ కార్యదర్శి వినోద్, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాలుగా ముగ్గుల పోటీల నిర్వాహణ

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

దశాబ్దాలుగా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్న రామకోటి రామరాజును అభినందిస్తున్నామని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమన్నారు. గజ్వేల్ నియోజకవర్గం తాలూకా స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నారని మహిళల నుంచి మంచి స్పందన వస్తుందని వారు గుర్తు చేశారు. ఇందులో భాగంగా సత్యసాయిబాబా మందిరంలో బహుమతులను ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి ప్రొద్దుటూరు ప్రేమావతి, ద్వితీయ బహుమతి దుర్గం దీప, కొలపాక ప్రియాంక, తృతీయ బహుమతి రాచకొండ శ్రావణి, స్వరూపలకు అందజేయగా, 50మందికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ యాదగిరి, స్థానిక కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్, నాచారం గుట్ట డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సామాజిక సమరసత జిల్లా అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు, కల్లూరు రాములు, జగ్గారి శ్రీహరి, మాలే శంకరయ్య, ఆంజనేయులు గౌడ్, డ్రైవర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణం శుభప్రదం

ఏసీపి ఎం.రమేష్ గౌడ్





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఆర్టీసీ బస్సులో ప్రయాణం ఎంతో సురక్షితమని గజ్వేల్ ఏసీపీ ఎం. రమేష్ గౌడ్ అన్నారు. శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో మహిళా కండక్టర్లకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ మాసం ఉత్తమ ప్రతిభ చూపిన డ్రైవర్ కండక్టర్లకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు అందజేశామన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం శుభప్రదమని, డ్రైవర్, కండక్టర్లకు రోడ్డు భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆర్టీసీ సంస్థ సిబ్బంది ప్రయాణికుల పట్ల నిర్వహించే నిబద్ధతను సంస్థ అభివృద్ధికి సిబ్బంది కృషిని అభినందించారు. ఉత్తమ కేఎంపీఎల్ సాధించిన ఇద్దరు డ్రైవర్లు బి దాస్, డి.నర్సింలులను అభినందించారు. అంతేకాకుండా ఈపీకే సాధించిన ఎక్స్‌ప్రెస్ కండక్టర్లు మహేష్, లక్ష్మయ్య, నర్సింగరావు, పల్లె వెలుగు కండక్టర్లు గణేష్, శ్రీనివాస్, అంబదాస్‌లకు క్యాష్ అవార్డ్స్ ప్రశంస పత్రాలను అందజేసి ప్రోత్సయించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బి.సురేఖ, డిప్యూటీ సూపరింటెండెంట్ జే.పాల్, ఎస్టీఐ, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి

- మర్కుక్ మండలానికి రూ.,, కోటి 50 లక్షల మంజూరు
- మర్కుక్ మండల బీఆర్ఎస్ నాయకుల హర్షం

నవతెలంగాణ-మర్కుక్

దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం, బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో గ్రామాల రూపురేఖలు మారి అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని మర్కుక్ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, ఎంపీపీ తాండ పాండుగౌడ్, జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు. శనివారం నవతెలంగాణతో మాట్లాడుతూ మర్కుక్ మండలంలో 16 గ్రామాలకు ఎన్ఆర్ జీఎస్ నిధుల నుంచి సీసీ రోడ్లకు రూ.,1 కోటి 50 లక్షలు మంజూరైనట్లు వారు తెలిపారు. పాములపర్తి, కాశిరెడ్డిపల్లికి రూ,20 లక్షల చొప్పున, అంగడికిష్టాపూర్, చేబర్తి, ఇప్పల గూడెం, దామరకుంట, మర్కుక్, కర్కపట్ల, మర్కుక్, నర్సన్నపేట, పాతూరు గ్రామాలకు రూ.,, 10 లక్షల చొప్పున, వర్ధరాజ్ పూర్, శివారు వెంకటాపూర్, ఎర్రవల్లి, గణేష్ పల్లి,భావానందపూర్, గంగాపూర్-యూసుఫ్ ఖాన్ పల్లి గ్రామాలకు రూ.,5 లక్షల చొప్పున మంజూరు కావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ కు ,మంత్రి హరీశ్ రావుకు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గజ్వెల్ మన కెసిఆర్ అనె నినాదంతో మండల వ్యాప్తంగా త్వరలో మండల ప్రజా ప్రతినిధులతో సమిష్టిగా కలిసి ఇంటింటికి సీఎం కేసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలపై కరపత్రల పంపిణి కార్యక్రమం చేపడతమన్నారు. పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి చెంది, స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకున్నాయన్నారు.

మద్యానికి బానిసై ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కల్హేర్



మద్యానికి బానిసైన వ్యక్తి జీవితంపై విరక్తి చెంది వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కల్హేర్ మండలంలోని బిబిపేట్ గ్రామ శివారులో శనివారం జరిగిందని కల్హేర్ ఎస్సై ప్రశాంత్ తెలిపారు, ఎస్సై ప్రశాంత్ కథనం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బిబిపేట్ గ్రామానికి చెందిన వడ్డె సాయిలు (35) కు గత ఎనిమిది సంవత్సరముల కింద జగన్నాథ్ పల్లి గ్రామానికి చెందిన అంజలితో వివాహం జరిగింది.గత రెండు సంవత్సరాల క్రితం భార్యాభర్తలు ఇద్దరు మధ్య బేధాభిప్రాయాలు రావడంతో అతని భార్య తన పుట్టినింటికి వెళ్ళింది, అయితే ఇరువురి గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీలు కూడా నిర్వహించిన భార్య కాపురానికి రాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెందిన సాయిలు(35) మద్యానికి బానిసై గ్రామ శివారులో వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జాతరలో పాల్గొని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీ



నవతెలంగాణ-తొగుట

వెంకటేశ్వర స్వామిని ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి దర్శించుకొని పత్యేక పూజలు నిర్వహించారు. శనివారం వెంకట్రావుపేట గ్రామ సమీపంలో వెంకటేశ్వర స్వామి జాతరకు హాజరై యోగేశ్వర స్వామిని, వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ పాత్కుల లీలదేవి వెంక టేశం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడి పల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ బొడ్డు నర్సింలు, ఆత్మ కమిటీ డైరెక్టర్ దూలం బైరా గౌడ్, నర్సెట్టి మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య, టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సిలివేరి మల్లారెడ్డి, వివిధ గ్రామాల తాజా,మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.